

# imaagine

Issue 009 • Feb 2012




Maa Music Awards and Maa Gold Launch

imaagine
Issue 009 • Feb 2012

# సత్యమేవ జయతే!

'పచ్చినిజం చెప్పి నన్ను ఇబ్బందిపెట్టినా ఫరవాలేదు గానీ ఒక తియ్యటి అబద్ధం చెప్పడం ద్వారా నన్ను భ్రమల్లో బతకనివ్వద్దు' అని ఆంగ్లంలో ఓ సామెత ఉంది. నిజం చెప్పడం ఒక జీవన విధానం కావలసిన మన సంస్కృతిలో మనం అక్కడక్కడా మరకల్ని చూస్తున్నాం. ఉన్నది ఉన్నట్టుగా చెప్పడం నిజం అనుకుంటే దానికి చిలవలు పలవలు కలిపి, మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమే అబద్ధం. నిజానికి ఎలాంటి

అవసరం లేకపోయినా అదో అలవాటు లాగ, చెప్పినా ఏం కాదు అనే ఆలోచనతో ఆ సమయానికి అబద్ధంపూసిన మాట వేయడం వల్ల కొందరి జీవితాల్లో ఆవేదన మొదలవుతుంది. పీకలమీదికి వచ్చిన పరిస్థితుల్లో కాస్త అటూ ఇటూగా చెప్పొచ్చేమో గానీ... సాధారణ జీవితంలో అబద్ధం ఓ విషబీజం లాంటిది. నిజం చెబితే మనం ఎక్కువ గుర్తు పెట్టుకోనక్కర్లేదు అన్నాడొకాయన. మనం అబద్ధాన్నే ఆశ్రయిస్తే, ఎవరికి ఏం చెప్పామోగుర్తు రాక, మళ్లీ కొత్త అబద్ధాలు ఆడాల్సి ఉంటుంది. ఇది మనం అనవసరంగా తెచ్చి పెట్టుకొనే దుస్థితి. నిజానికి నిజం మనం అనుకున్నంత భయంకరంగా ఉండదు. దాన్ని చెప్పడం వల్ల మనం ఊహించుకున్నంత విపత్కర పరిస్థితులూ రావు. ఇవన్నీ కేవలం భ్రమలు. నిజం నిప్పు లాంటిది. అది ఏనాటికైనా బయటకివస్తుంది. అది ఎవరో ఎవరికో చెప్పే బదులు మనమే నిజాయితీగా బతికితే సరిపోతుంది కదా! సరిగ్గా దీనికి రెండో కోణం- మనం అబద్ధాన్ని గుర్తించగలిగే విచక్షణ పెంచుకోవడం. దానికి  లై డిటెక్టర్లు వగైరాలు అవసరం లేదు గానీ... అబద్ధం చెప్పే మనిషి ముఖకవళికలే ఆ విషయాన్ని చెప్తాయి. మనకి నిజంగా ఆప్తుడైన వ్యక్తి గురించి ఎవరో ఏదో చెబితే దానిలో నిజానిజాలు ఆలోచించకుండా వెంటనే నమ్మేసి బంధాల్ని బలహీనం చేసుకొన్న సందర్భాలు మనం ఎన్నో చూసి ఉంటాం. అందుకే మనం నిజాన్నే మాట్లాడదాం. ఏది నిజమో ఏది అబద్ధమో తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం.

Editorial Team
Hasam Raja
Gora
Kuchi
Swapnesh Chintala
Aditya
PMV Subba Raju
Satish Kumar

Coordination: Team - Brand & Communications
Art Direction & Design : teamportrayal.com
Published by:
MAA Television Network Limited

maa TELEVISION NETWORK LTD
Aishwarya House, Rd # 44, Jubilee Hills, Hyderabad - 500 033.
Phone: +91 40 6653 8383, Fax: +91 40 6653 8599,
www.maatv.com.

# మిస్సమ్మ
## ఓ ఆడపిల్ల కథ



మాటీవి ఫిక్షన్‌లో బలోపేతం అవుతున్న నేపథ్యంలో మా విజయహారంలో చేరిన మరో ధారావాహిక 'మిస్సమ్మ'. రెండు ప్రధాన ఛానెళ్లు సీరియల్స్‌లో తమకంటూ ప్రేక్షకుల్ని సంపాదించుకొన్నా మూడో ఛానెల్‌గా మాటీవీ వాటితో పోటీపడుతూ, ఏ మాత్రం వెనుకాడకుండా ప్రేక్షకుల్ని తమవైపు తిప్పుకోగలగడం, వారి అభిమానాన్ని పొందుతూ ఉండడం విశేషం. 'అన్నాచెల్లెళ్లు' లాంటి స్ట్రెయిట్ తెలుగు సీరియల్స్‌తో పాటు, అనువాద సీరియల్స్ కూడా విజయం సాధించాయని మనకు తెలుసు. ఈ క్రమంలో ఇప్పుడు మిస్సమ్మకి మంచి రేటింగ్స్ రావడం శుభసూచకం. సెంటిమెంట్, ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా సమపాళ్లలో కలగలసిన  సీరియల్ మిస్సమ్మ. తల్లిలేని ముగ్గురు ఆడపిల్లలంటే ప్రేక్షకులకు ఒక సాఫ్ట్‌కార్నర్ ఉంటుంది. అందులోనూ చిన్నపిల్లలు. అది ఇంకా ఆకర్షించే విషయం. ఇలాంటి కథాంశం సగటు సీరియల్ వీక్షకులకు నచ్చుతుంది. మిస్సమ్మ విషయంలో ఈ అంచనా మరోసారి నిజమైంది. సాధారణంగా ఒక ధారావాహిక ప్రారంభమయ్యాక, అది పూర్తిస్థాయిలో ప్రేక్షకులకు చేరడానికి కొంచెం  సమయం పడుతుంది. ఈ సంప్రదాయాన్ని మిస్సమ్మ ధారావాహిక బ్రేక్ చేసింది. మొదటి ఎపిసోడ్ నుంచే అనూహ్యమైన రేటింగ్స్ సాధించింది. ఈ ఆనంద సందర్భానికి ఛానెల్ షేర్ 11.08 రావడం కూడా తోడై, ఈ విజయాన్ని మా కుటుంబసభ్యులు సెలబ్రేట్ చేసుకున్నారు. ఆడపిల్ల, పంజరం, ఆడదే ఆధారం, భార్యామణి వంటి సూపర్‌హిట్ సీరియల్స్‌తో పాటు మన మిస్సమ్మ సృష్టికర్త శ్రీ అనంతకుమార్‌గారు ఆత్మీయ అతిథిగా వచ్చారు. విజయాన్ని పంచుకొనే ఈ కొత్త అనుభూతికి ఆయన ఎంతగానే సంతోషించారు. 'నేను చాలా ఎక్కువ రేటింగ్స్ ఇచ్చిన ఏ సీరియల్ విషయంలోనూ నాకు ఇలా జరగలేదు. మిస్సమ్మ మాటీవిలో ప్రారం భం కావడం, మొదటి నుంచే మంచి రేటింగ్స్ రావడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. ముందుముందు ఇంకా మంచి ఎపిసోడ్స్ వస్తాయి. ఈ విజయం ఇలాగే కొనసాగుతుందని చెబుతూ, కొనసాగాలని కోరుకుంటున్నాను' అని అనంతకుమార్ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# 24 క్యారెట్ వినోదం








‘మా’ దారి బంగారుదారి అని సరికొత్తగా నినదించింది ‘మా’ టీవీ. తెలుగు టెలివిజన్ రంగంలో ఎప్పటికప్పుడు సరికొత్త పుంతలు తొక్కుతూ వినూత్న కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ దినదిన ప్రవర్ధమానమవుతున్న మా టీవీ ఇప్పుడు మరొక సువర్ణ అధ్యాయానికి నాంది పలికింది. అదే ‘మా గోల్డ్’ ఛానెల్.

ఫ్లాగ్‌షిప్ ఛానెల్‌గా తెలుగు లోగిళ్లల్లోకి దూసుకుపోతున్న మా టీవీ ఇప్పటికే మా మ్యూజిక్, మా మూవీస్ ఛానెల్స్‌తో ప్రేక్షకులకు మేలయిన వినోదాన్ని అందిస్తోంది. ఈ వినోద ఛానెళ్ల పుష్పగుచ్ఛంలో సరికొత్త స్వర్ణకమలం... ‘మా గోల్డ్’.

24 క్యారెట్ మేలిమి వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ఆవిర్భవించింది ‘మా గోల్డ్’. మా టీవీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మా మ్యూజిక్ అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా జనవరి 25, 2012న సంస్థ ఛైర్మన్ శ్రీ నిమ్మగడ్డ ప్రసాద్ సారథ్యంలో సంస్థ డైరెక్టర్ శ్రీ రామ్‌చరణ్ తేజ చేతుల మీదుగా మా గోల్డ్‌ని ఆవిష్కరించారు. హీరో నాగచైతన్య మా గోల్డ్ ప్రోమోలను ఆవిష్కరించారు.

మా గోల్డ్ – తెలుగు జనరల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్ల రంగంలో ఒక వినూత్న ప్రయోగం. సీరియళ్లు చూడని ప్రేక్షకుల కోసం వెరైటీ ప్రోగ్రామ్స్‌ని అందిస్తూ ప్రత్యేకమైన గేమ్ షోస్, రియాల్టీ షోస్, కామెడీ ప్రోగ్రామ్స్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఏర్పడిన ఛానెల్ – మా గోల్డ్. ఈ ఛానెల్ టార్గెట్ ఆడియెన్స్ ముఖ్యంగా జనరేషన్ నెక్స్‌ట్. పూర్తిస్థాయి వినోదాన్ని కోరుకునే యువతరానికి వారి ఎనర్జీకి తగినట్లు వెరైటీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రోగ్రామ్స్ అందిస్తుంది మా గోల్డ్.

మా టీవీ నెట్‌వర్క్‌లో ఉన్న ఛానెళ్లకు పోటీగా కాకుండా, వాటితో సరిసమానంగా చక్కని వినోదాన్ని అందిస్తూ తెలుగు వినోదరంగంలో ‘మా’ ప్రతిష్ఠను ఇనుమడింపజేసే విధంగా డిజైన్ చేసిన ఛానెల్... మా గోల్డ్.

ఫిబ్రవరి 5 నుంచి పూర్తిస్థాయి ప్రసారాలతో తెలుగు ప్రేక్షకులకు 24 క్యారెట్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తోంది మన మా గోల్డ్.



Madurai

# మధురై రామేశ్వరం యాత్ర

**ఈ విశ్వంలో ఎనభైనాలుగు లక్షల జీవరాశులు ఉన్నాయంటారు. అనేక జన్మలలో మనం చేసుకున్న పుణ్యఫలితం మానవజన్మ లభించడం. మానవజన్మలో కూడా వేదభూమి, పుణ్యభూమి, కర్మభూమి అయిన భారతదేశంలో జన్మించడం పూర్వజన్మల సుకృతం. భగవదారాధన, పుణ్యక్షేత్ర దర్శనం భారతజాతి జీవనవిధానంలో అంతర్భాగమై ఈ దేశాన్ని, సంస్కృతిని నిరంతరం పరిరక్షిస్తూ మనల్ని మనం ఆధ్యాత్మికంగా సంస్కరించుకోవడానికే కాకుండా ఈ జాతివికాసానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి.**

ఇటీవల మా కుటుంబసభ్యులతో కలిసి మధురై, పళని, రామేశ్వరం, శ్రీవిల్లిపుత్తూరు తదితరాది పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నాం. మేం ముందుగా ఒక విహారయాత్రకి వెళ్దామని అన్ని ప్రయత్నాలు చేసుకొని బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నప్పుడు కొన్ని అనివార్య పరిస్థితుల వలన ఆఖరి నిమిషంలో మా ప్రయాణంలో మార్పులు జరిగాయి. అకస్మాత్తుగా మధురై, రామేశ్వరం వెళ్లాలని నిర్ణయించుకున్నాం. నిజం చెప్పాలంటే ఆ జగన్మాత అపార కరుణ మాపై వర్షించి మమ్మల్ని మధురై వైపు మళ్లించింది. బహుశా కొద్ది రోజులుగా నాచేత మధురమీనాక్షి స్తోత్రం ఆవిడ చదివించడం ఇందుకు మూలం ఏమో అన్న భావన! జగన్మాత లీలలకు అంతుండదు కదా! ఏదైనా క్షేత్రదర్శనం అనుకున్నప్పుడు ఇంటర్నెట్ పూర్తిగా ఉపయోగించుకోవడం ఎంతైనా ఆవశ్యకం. ఆ క్షేత్రం గురించి, చుట్టుపక్కల ఉన్న ప్రదేశాల గురించి మనం అధ్యయనం చేసి, ఆ క్షేత్రాలన్నిటినీ మానసిక దర్శనం చేసుకొనే ప్రయత్నం జరగాలి. ఆ ప్రదేశాలకు మనం వెళ్లినప్పుడు ఇంతకుముందే ఆ ప్రదేశం చూశామేమో అన్న భావన కలగాలి.

ఇక ప్రయాణానికి వస్తే... మేం 8వ తారీఖు స్పైస్-జెట్ వారి హైదరాబాద్ నుంచి మధురైకి నేరుగా ఉన్న విమానంలో సాయంత్రం 6.45కి బయలుదేరాము. రాత్రి 8.40 కి మధురై చేరుకున్నాము. ముందుగానే ఏర్పాటు చేసుకున్న ఒక ఆధునిక హోటల్‌లో ఆ రాత్రి బస చేశాము. ఆ రాత్రి విశ్రాంతి తీసుకున్నాక మర్నాడు ఉదయం 6 గం.లకు మధురై దేవాలయానికి చేరుకున్నాము. సుప్రసిద్ధ దేవీ మీనాక్షి మరియు సుందరేశ్వర ఆలయాలను, పవిత్ర వైగై నదీజలాలతో పునీతమైన సుందరనగరం మన జాతికి ఆ అమ్మ పెట్టిన బిక్ష. ఈ స్థలం నుంచి శక్తిస్వరూపిణి అయిన మీనాక్షిదేవి మానవరూపంలో అవతరించి పాండ్యరాజపుత్రికగా పరిపాలన చేసి, తన భక్తకోటి రక్షణ కోసం అనేక మహిమలు ప్రదర్శించి పరమేశ్వరుని సతీమణి అయింది. మధురైలో ఎటు చూసినా నిలువెత్తు గోపురాలు. అద్భుత శిల్పకళ, విశాలమైన మండపాలు మనం ఈ నేత్రాలతో చూడగలగడం కొన్ని వేల జన్మలలో మనం చేసుకొన్న పుణ్యఫలితం. ఈ ఆలయంలో 14 గోపురాలు ఉన్నాయి. నాలుగు రాజగోపురాలు అతి ముఖ్యమైనవి. ఈ నాలుగు గోపురాలు దాదాపుగా 150 నుంచి 160 అడుగుల ఎత్తులో మనకి దర్శనమిస్తాయి. ఆనాటి శిల్పులు ఈ గోపురాలపై పురాణగాథలను అత్యద్భుతంగా మలిచారు. మీనాక్షి అమ్మవారు కొన్నివేల సంవత్సరాల క్రితం ఉద్భవించినా ప్రస్తుతం మనం చూస్తున్న దేవాలయం 13 నుంచి 19 శతాబ్దం వరకు నిర్మించినట్లుగా చరిత్ర చెబుతోంది. అంతే పూర్తి దేవాలయ సముదాయం నిర్మించడానికి దాదాపు 600 సంవత్సరాలు పట్టిందన్నమాట. కొన్ని తరాల రాజులు, వేలమంది శిల్పుల అనిర్వచనీయమైన కృషికి ఈ దేవాలయం అపురూప నిదర్శనం.

ముందుగా మీనాక్షి అమ్మవారిని దర్శనం చేసుకొని, తరువాత సుందరేశ్వరుడిని సేవించుకోవడం సంప్రదాయం. ఈ దేవాలయంలో విశాలమైన మండపాలు అనేకం మనకి సాక్షాత్కరిస్తాయి.ఆ అమ్మని మా కుటుంబసభ్యులతో దర్శించుకొని మీనాక్షి స్తోత్రం, మీనాక్షి పంచరత్నం పఠిస్తుంటే భావోద్వేగాలకు లోనై నా కన్నుల నుంచి అశ్రుజలధారలు ప్రవహించాయి. ఆ అమ్మవారి సౌందర్యం వర్ణనాతీతం. ఆ అమ్మ చిత్రపటాన్ని నా ముందుర పెట్టుకొని నా అనుభవాలు రాస్తుంటే మీనాక్షి అమ్మవారే నా చేత వ్రాయిస్తున్న ఉద్వేగానికి లోనవుతున్నాను. ఒక చేత్తో రామచిలుక, మరో చేత్తో పూలదండ- ఆమె ముగ్ధమనోహరరూపం అపురూపం, అద్భుతం. ఈ దేవాలయ సముదాయం చూడడానికి కనీసం నాలుగు గంటల సమయం కేటాయించాలి.

ఈ ఆలయప్రాంగణంలో పుష్కరిణి మరో విశేషం. ఈ పుష్కరిణిని 'ఆది తీర్థం' అంటారు. ఇక్కడ మీరు ఒక బంగారు కమలాన్ని దర్శించవచ్చు. ఈ తీర్థంలో స్నానం చేసినవారికి కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం. అయితే మేం వెళ్లినప్పుడు ఈ తీర్థం మరమ్మత్తుల కోసం మూసి ఉంది. తరువాత ఆ పరమేశ్వరుని సుందరేశ్వరుని రూపంలో దర్శించుకొని మా జన్మ కృతార్థం చేసుకున్నాము.

మీనాక్షి దేవాలయ దర్శనం తరువాత ఉపాహారం ముగించుకొని మరొక ముఖ్యమైన దేవాలయ దర్శనానికి బయల్దేరాము. చాలామందికి తెలియని విషయం- మధురై సమీపంలో మూడు ప్రసిద్ధ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాలు ఉన్నాయి. శ్రీ చాగంటి కోటేశ్వరరావుగారి ప్రవచనాలు వినడం వలన శంకరాచార్య విరచిత సుబ్రహ్మణ్య భుజంగం గత కొద్ది రోజులుగా పఠించడం... అనతికాలంలోనే ఈ దేవాలయ సందర్శనయాత్ర కాకతాళీయం అని అనుకోలేము. భగవంతుని దయ ఇలాగే అనుభవిస్తూ ఉంటామని నాకు అనిపిస్తూ ఉంటుంది. తమిళనాడు రాష్ట్రంలో 6 సుబ్రహ్మణ్య దేవాలయాలను ప్రత్యేకంగా పేర్కొంటారు. ఆ ఆరు దేవాలయాల్లో తిరుప్పుకుండ్రం, పాల ముదిర్‌సొలై మరియు పళని దేవాలయాలు మధురైకి సమీపంలో ఉన్నాయి. మేం 9వ తారీఖున పాలముదిర్‌సొలై అనే సుబ్రహ్మణ్య దేవాలయం దర్శించాము. ఈ దేవాలయం మధురైకి 15 కి.మీ. దూరంలో అటవీప్రాంతంలోని ఒక కొండమీద ఉంది. స్వామివారి విగ్రహం పక్కన ఆయన భార్య వల్లీ దేవయాని విగ్రహాలు కూడా మనం చూస్తాం. ఈ విగ్రహం చేతిలో పాషాణంతో తయారైన ఆయుధం ఉంటుంది. ఈ దేవాలయ దర్శనం, సుబ్రహ్మణ్య భుజంగ పఠనం తరువాత మధ్యాహ్న భోజనానికి మధురై చేరుకున్నాము. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నాక నాలుగు గంటలకు బయలుదేరి మధురైకి 71 కి.మీ. దూరంలో గల శ్రీవిల్లిపుత్తూరుకి చేరుకున్నాము. ఈ



Meenakshi Temple


Kodai Nature

పుణ్యక్షేత్రంలో పూర్వం గోదాదేవి భూదేవి అంశంతో జన్మించి ఆ విష్ణుమూర్తిని తన భర్తగా భావించి కొలిచింది. 30 రోజులపాటు ధనుర్మాస వ్రతం ఆచరించి, 30 పాశురాలతో ఆ దేవదేవుని కొలిచి చివరకు ఆయనతోనే వివాహం జరిపించుకొని ఆయనతో ఐక్యమైపోవడం ఈ కలియుగంలో జరిగిన మహాద్భుతంగా చెప్పవచ్చు. 30 పాశురాలు తిరుప్పావైగా ధనుర్మాసంలో దేవాలయాల్లో తెల్లవారుజామున విశేష పూజలందుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ దేవాలయంలో ఆండాళ్ అమ్మవారు విష్ణుమూర్తి కోసం తెచ్చిన పూలు తను అలంకరించుకొని అక్కడే ఒక బావిలో తన ప్రతిబింబాన్ని ప్రతిరోజు దర్శించుకోనేది. ఆ బావిని ఈ రోజు కూడా మనం చూడవచ్చు. ఆండాళ్ అమ్మవారి ఆలయం ప్రక్కనే వటపత్రసాయి ఆలయం ఉంది. ఈ ఆలయ గోపురం మహాద్భుతం. తమిళనాడులో అత్యంత ఎత్తైన గోపురంగా చెప్పవచ్చు. తమిళనాడు ప్రభుత్వ చిహ్నంగా ఇది భాసిల్లుతోంది.

ఈ దేవాలయ దర్శనం తరువాత రాత్రి 7గం.ల ప్రాంతంలో మధురైకి తిరిగి చేరుకున్నాము. ఆ మరునాడు ఉదయం మధురైలో బస ఖాళీ చేసి 120 కి.మీ. దూరంలో ప్రఖ్యాత సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం పళనికి బయలుదేరాము. దాదాపు రెండున్నర గంటల ప్రయాణం చేసి పళని చేరుకున్నాము. పళనిలో గుర్తుంచుకోవలసిన విషయాలు ఏమిటంటే దేవాలయం కొండమీద ఉంది. దాదాపు 693 మెట్లు ఉన్నాయి. అయితే భక్తుల సౌకర్యార్థం రోప్ వే, వించ్ సదుపాయాలు కూడా కలగజేశారు. మధ్యాహ్నం ఒంటిగంటకి దేవాలయం మూసివేసి తిరిగి నాలుగు గంటలకు తీస్తారు. అలాగే రోప్ వే కూడా మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండున్నర వరకు మూసివేస్తారు. మేం హడావిడిగా రోప్‌వే ద్వారా దేవాలయానికి చేరుకున్నాము. అత్యంత సుందరమూర్తి అయిన సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకొని వచ్చేటప్పుడు వించ్‌లో కొండ క్రిందకు చేరుకున్నాము. పళని సుబ్రహ్మణ్యేశ్వరుడు అభిషేకప్రియుడు. షణ్ముగ నదీతీరంలో ఉన్న శిరగిరి కొండమీద ఖనిజాలతో తయారైన విగ్రహం స్వామివారిది. అభిషేక జలాలను ఔషధంగా వాడతారు.

పళని నుంచి ఒకటిన్నర రోజుల పాటు మా ప్రయాణం విహారయాత్ర రూపు సంతరించుకుంది. కొడైకెనాలు పళని నుంచి 60 కి.మీ. దాదాపు పూర్తిగా ఘాట్ రోడ్డు. కొడైలో ఆహ్లాదకరమైన అద్భుత వాతావరణం, మబ్బుల్లో తేలియాడుతున్న ప్రయాణం అక్కడి ప్రత్యేకత. అక్కడికి వెళ్లిన తరువాత ప్రఖ్యాతిగాంచిన కొడై సరస్సు ప్రక్కనే ఉన్న కార్లటన్ హొటల్లో బస చేశాము. అక్కడ వసతి, సదుపాయాలు ఒక అద్భుతమైన అనుభూతి.

కొడై ప్రకృతి ఆరాధకులకు ఒక స్వర్గధామం. ప్రకృతిలో భగవంతుని దర్శించగలగడం ఒక అదృష్టంగా, కర్తవ్యంగా భావిస్తాను. విహార యాత్రలు స్వస్థత కూర్చడమే కాకుండా కుటుంబసభ్యుల మధ్య అనుబంధం పెరగడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ యాత్రలో మా తమ్ముడు, భార్య, వారి పిల్లలు, మా అమ్మగారు కూడా కలవడం మరింత ఆనందానికి హేతువయ్యాయి. మన సంస్కృతి, సంప్రదాయాలు, ప్రాచీన కళలు, అద్భుతమైన మన దేశంలోని విభిన్న దృక్పథాలు మనల్ని ఆలోచింపచేసి మానసికంగా మరింత విశాలత్వానికి దోహదం చేస్తాయి. (ఈ కారణంగానే మాటివిలో సీనియర్ ఉద్యోగులకు హాలిడే తప్పనిసరి చేశాము)

12వ తారీఖు ఉదయం కొడై నుంచి రామేశ్వరానికి బయలుదేరాము. కొడై నుంచి మధురై మీదుగా రామేశ్వరం చేరుకోవాలి. కొడై నుంచి మధురైకి 120 కి.మీ. మధురై నుంచి రామేశ్వరానికి 160 కి.మీ. ప్రయాణం చేయాలి. మేము దారిలో మధురైలో హెరిటేజ్ హొటల్‌లో మధ్యాహ్న భోజనం పూర్తిచేశాము. హెరిటేజ్ హొటల్ ఒక అద్భుతమైన అనుభూతి. విశాలమైన స్థలంలో అత్యాధునిక సదుపాయాలు, మంచి భోజనం ఇక్కడి ప్రత్యేకత. మధురై వెళ్తే హెరిటేజ్ హొటల్ చూడడం మరచిపోకండి. సాయంత్రం 5 గం.లకు రామేశ్వరం చేరుకున్నాము. రామేశ్వరానికి సముద్రంలో నిర్మించిన పంబన్ వంతెన మీద ప్రయాణం ఒక అద్భుతమైన అనుభూతి. రెండువైపులా సముద్రం, మధ్యలోంచి రోడ్డు ప్రయాణం... ఇదీ ఆ దృశ్యం. రామేశ్వరం ప్రఖ్యాతిగాంచిన ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా కొలవబడుతోంది. హిందువుగా జన్మనెత్తినందుకు ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం మన కర్తవ్యమని నా భావన. రావణుని చంపిన బ్రహ్మహత్యాపాపం పోగొట్టుకోవడానికి శ్రీరాముడు శివుడిని ప్రార్థించి, రామలింగేశ్వర ప్రతిష్టకై ఆంజనేయుడిని కైలాసానికి పంపుతాడు. సమయానికి ఆంజనేయుడు రాలేకపోవడం వలన సీతాదేవి ఇసుకతో లింగాన్ని చేస్తుంది. ఆమె పవిత్ర స్పర్శచే లింగం గట్టిపడి నిలుస్తుంది. ప్రతిష్ట జరిగిన తరువాత హనుమంతుడు తెచ్చిన లింగాన్ని కూడా గుడిలోనే ద్వారానికి దగ్గరలో శ్రీరాముడు ప్రతిష్టించడం మనం చూడొచ్చు. అందువలన దేవాలయమునకు వెళ్లినప్పుడు మొదటి హనుమంతుడు తెచ్చిన లింగాన్ని పూజించి, తరువాత సీత ప్రతిష్టించిన రామలింగేశ్వరుని పూజిస్తాము. రామలింగేశ్వరుడిని త్రేతాయుగ కాలంలోనే ప్రతిష్టించినప్పటికీ ప్రస్తుత దేవాలయం 12 నుంచి 16వ శతాబ్దాల కాలంలో నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. దాదాపు 15 ఎకరాల స్థలంలో ఉన్న ఈ దేవాలయం అద్భుతమైన గోపురాలు, భారీ కుడ్యాలు... దాదాపు 400 స్తంభాలతో కన్నుల పండువుగా గోచరిస్తుంది. దేవాలయం పక్కనే ఉన్న మూడు మండపాలు దాదాపు 4000 అడుగుల పొడవున ఉండడం వలన ప్రపంచంలోని అద్భుతాలలో ఒకటిగా ఎంచబడుతోంది. ఈ దేవాలయ ప్రాంగణంలో 22 బావుల రూపంలో తీర్థాలు మనం చూడొచ్చు. ఈ తీర్థాలలో స్నానమాచరించడం ఒక ఆచారంగా భక్తులు భావిస్తారు. ఇక్కడ స్నానం చేస్తే దేహపరిశుభ్రతే గాక, మనసు కూడా పునీతమవుతుంది. ఈ తీర్థాలు పవిత్రమైనవే కాక ఓషధీగుణాలు కలిగి ఉంటాయని భక్తుల నమ్మకం.

మేం ఆ సాయంత్రం రామలింగేశ్వరుడిని, పర్వతవర్థని అమ్మవారిని దర్శనం చేసుకొని ఆ రాత్రికి హొటల్‌లో బస చేశాము. మర్నాడు ఉదయం మరొకసారి దైవదర్శనం తరువాత మధురైకి తిరిగి బయలుదేరాము. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి మధురై చేరుకొని హెరిటేజ్ హొటల్‌లో భోజనం అయిన తరువాత సాయంత్రం నాలుగు గంటలకు మధుర మీనాక్షి అమ్మవారి దర్శనం ఇంకోసారి చేసుకోగలిగాము. ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లే దారిలో మూడో సుబ్రహ్మణ్యేశ్వర ఆలయమైన తిరుప్పుకుండ్రం సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకున్నాము. ఈ ఆలయం రెండువేల సంవత్సరాల క్రితం నిర్మింపబడిందని చెబుతారు. ఈ ఆలయం 48 స్తంభాల ప్రాంగణంలో 1050 అడుగుల ఎత్తుగల కొండపై ఉన్నది. సుబ్రహ్మణ్యేశ్వరుడు ఇంద్రుని కోరిక మేరకు ఆయన కుమార్తె దేవసేనను వివాహమాడిన ప్రదేశం ఇది. ఆ స్వామికి ఉన్న ఏకైన గుహాలయం ఇదే. కొండపై ఉన్న సరస్సు స్వామి తన శక్తిబల్లెంతో సృష్టించడం వలన ఈ నీరు ఎప్పటికీ ఎండదు. ఈ నీరు గంగానదికి సమానంగా భావిస్తారు. ఇక్కడికి సమీపంలో లక్ష్మీతీర్థం, బ్రహ్మతీర్థం ఉన్నాయి. లక్ష్మీతీర్థానికి చర్మవ్యాధులు, బ్రహ్మతీర్థానికి చక్కెరవ్యాధిని నయం చేసే శక్తి ఉందని నమ్ముతారు. ఆలయ దర్శనం తరువాత రాత్రి 9 గం.లకు స్పైస్ జెట్ విమానంలో బయలుదేరి రాత్రి 11 గం.లకు హైదరాబాద్ చేరుకున్నాము. మా పుణ్యక్షేత్ర యాత్ర జయప్రదంగా ముగిసింది.

***ఓం శాంతి శాంతి శాంతి.***

– సి. రామకృష్ణ
Director, MAA TV


Kodai Lake

# మా పుణ్యక్షేత్రం నత్తారామేశ్వరం శ్రీరామేశ్వరస్వామి క్షేత్రం

## యుగయుగాలనాటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం






పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం అత్తిలికి 4 కిలో మీటర్ల దూరంలో నత్తా రామేశ్వరం గ్రామంలో వుంది యుగయుగాలనాటి మహామహిమాన్విత శ్రీ రామేశ్వర స్వామివారి క్షేత్రం. క్షేత్రప్రాంగణంలో దక్షిణాభిముఖం-పశ్చిమాభి ముఖంగా మహదేవుని "శివలింగాలు" వుండడం భారతదేశంలోనే అత్యంత అరుదంటారు పెద్దలు. గోస్తనీ నదిని ఆనుకొని దివ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న "నత్తారావేుశ్వర క్షేత్ర" దర్శనం సర్వపాపహరణం-సర్వభాగ్యప్రదం.

గోస్తనీనది పుట్టుక : మహాతపశ్శాలి పృధు చక్రవర్తి ప్రజా సంక్షేమం కోసం దివ్య ఔషధాల కోసం భూదేవిని ప్రార్థించి బాణం సంధించగా భూదేవి ప్రత్యక్షమైంది. పృధుచక్రవర్తి మానవ సంక్షేమం కోసం తలపెట్టిన కార్యాన్ని ఎంతో మెచ్చుకుంది. ఔషధులను "గోరూపం"గా ఇస్తానని మాటిచ్చి గోరూపం దాల్చింది భూదేవి. ఆ వెంటనే గోరూపధారిణిగా ఉన్న భూదేవి యొక్క నాలుగు స్థనముల నుండి క్షీరధారలు వెలువడ్డాయి. ఆ క్షీరధారలే... గోస్తనీనది పుట్టుకకు మూలం.

గోస్తనీ నదిలో సప్తకోటి రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠ : గోస్తనీనది ఆవిర్భావం తర్వాత...

అనేక సంవత్సరాలు ఏకాగ్ర చిత్తంతో విష్ణుదర్శనం కోసం తపమాచరించాడు పరశురాముడు. ఆయన భక్తికి మెచ్చి మహావిష్ణువు ప్రత్యక్షమై తనలోని నాలుగవ అంశం అయిన వైష్ణవ ధనుస్సును అనుగ్రహించాడు. దాంతో పరశురాముడు ఇరవై ఒక్క పర్యాయాలు భూమండలం సంచరించి కార్తవీర్యార్జునుని జయించి, అనేకమంది రాక్షసులను, క్షత్రియులను సంహరించాడు. ఆ దోష పరిహారం కోసం కైలాసం వెళ్ళి ఆ మహాదేవుని ఆనతితో ఒక "శివలింగా"న్ని వరంగా పొందాడు. ఆ లింగాన్ని గోస్తనీ నది తీరానికి తీసుకొని వచ్చి పలు విధాలైన పూజలు చేసి "పశ్చిమాభిముఖంగా" ప్రతిష్ఠించి సప్తకోటి రామలింగేశ్వరస్వామిగా నామకరణం చేశాడు. సప్తకోటి రామలింగేశ్వర స్వామి వారిని ఈ క్షేత్రంలో పశ్చిమాభిముఖంగా భక్తులు దర్శించుకుని తరించవచ్చు.

గోస్తనీనది జలం మధ్యలో నత్తలతో కూడిన ఇసుకలో రామేశ్వరస్వామి ప్రతిష్ఠ: రావణ సంహరణానంతరం దోషపరిహారం కోసం, కోటిలింగాల ప్రతిష్ఠాపన కోసం భూమండలమంతా సంచరించి సీతాలక్ష్మణ హనుమత్ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి గోస్తనీనదికి చేరారు. పశ్చిమాభిముఖంగా పరశురాముడు ప్రతిష్ఠించిన సప్తకోటి రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని శివలింగ ప్రతిష్ఠ చేయ సంకల్పించాడు. హనుమంతుని వారణాసికి పంపాడు- లింగం కోసం. కానీ హనుమంతుని రాక ఆలశ్యం కావడంతో ముహూర్తం మించడం వలన సీతమ్మతల్లితో కలసి శ్రీరామచంద్రులవారు జలం మధ్యలో "నత్తలతో కూడిన ఇసుకతో" ఒక మహిమాన్విత శివలింగాన్ని రూపొందించి, ఆ లింగాన్ని నదిపైకి తీసుకొనివచ్చి "రామేశ్వరస్వామి"గా నామకరణం చేసి దక్షిణాభిముఖంగా ప్రతిష్ఠించాడు. దేవతలు పుష్పవర్షం కురిపించారు. దేవదుందుభులు మ్రోగగా పరమేశ్వరుడు ప్రత్యక్షమయ్యాడు. "శ్రీరామచంద్రుడి"చే ప్రతిష్ఠింపబడ్డ ఈ లింగము – 'నత్తారామేశ్వరస్వామి'గా నిత్యపూజలతో అలరారుతుంది.

"మహాశివరాత్రి రోజున ఈ శివలింగానికి ఎవరు అభిషేకం చేసి, దీపమాలలు సమర్పిస్తారో వారు నా కృపకు పాత్రులవుతారు. ఇదొక మహాక్షేత్రం... భక్తితో ఈ క్షేత్రాన్ని దర్శించి సేవించుకునే భక్తులకు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో పాటు ముక్తి, మోక్షము తప్పక కలుగుతాయి" అని అనుగ్రహించాడు పరమశివుడు. ఈ క్షేత్రంలో దక్షిణాభిముఖంగా దర్శనమిస్తారు శ్రీనత్తారామేశ్వరస్వామి వారు.

క్షేత్రం ప్రత్యేకత: సహజంగా శివాలయాలలో వివాహాలు జరగవు కాని ఈ క్షేత్రంలో శ్రీరామచంద్రుని చేత శివలింగ ప్రతిష్టాపన జరిగింది కాబట్టి స్వామివారి కళ్యాణం జరిగే ప్రదేశంలోనే తరతరాలుగా భక్తులు వివాహాలు చేసుకొని వంశవృద్ధితో పాటు సుఖ సంతోషాలను పొందుతున్నారు.

క్షేత్రంలో దర్శించతగ్గ ఉపాలయాలు :

శ్రీ ఆంజనేయస్వామి – శ్రీసుబ్రహ్మణ్య స్వామి

శ్రీ వీరభద్రస్వామి – కాలభైరవస్వామి క్షేత్రపాలకులు.

వందల ఏళ్ళనాటి అశ్వర్థ (రావి) వృక్షము: శ్రీ స్వామివారి ఆలయానికి నైరుతి దిశలో వుంది ఈ మహావృక్షం. వందల సంవత్సరాలనాటి పవిత్రమైన రావి చెట్టు ఇది. ముఖ్యంగా సంతానం కోసం ఈ వృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేసి భక్తితో పూజించుకుంటే తప్పక సంతానయోగం కలుగుతుందన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. అనేక దూరప్రాంతాల నుండి ఈనాటికీ భక్తులు విశేష సంఖ్యలో ఇక్కడకు రావడం విశేషం.

శ్రీలక్ష్మణేశ్వరస్వామి ఆలయం: గోస్తనీనది తీరాన్ని ఆనుకుని తూర్పు వైపున వున్న ఆలయం శ్రీలక్ష్మణేశ్వరస్వామి వారి ఆలయం.

విశేష ఉత్సవాలు – పూజలు : వైశాఖమాసం – శుద్ధ పాడ్యమి లగాయతు అమావాస్య వరకు గోస్తనీనది తీరంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దర్శనం-విశేష పూజల వివరాలు ఇవీ:

బహుళదశమి: హనుమజ్జయంతి.

ఆశ్వయుజం: పార్వతీదేవికి నవరాత్రి ఉత్సవం.

కార్తీకమాసం: దీపదర్శనం

మార్గశిరం: శుద్ధ షష్ఠి – శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణం

నిత్యసేవలు: ఉదయం 5 గంటలకు ఆలయం తెరుస్తారు – మేలుకొలుపు

6 గంటల నుండి అర్చనలు – అభిషేకాలు – సర్వదర్శనం

9 గంటలకు – ధూపదర్శనం

మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన

సాయంత్రం 4 గంటలకు మరల ఆలయం తెరవడం – ప్రవేశ పూజలు

రాత్రి 8 గంటలకు ప్రాకారోత్సవం– పవళింపు సేవ.

ప్రతి శుక్రవారం అమ్మవారికి ఉదయం, సాయంత్రం కుంకుమార్చనలు – ప్రత్యేకం.

నత్తరామేశ్వరం సమీపంలోని దర్శనీయ ఆలయాలు

– విఘ్నేశ్వరస్వామి ఆలయం

– గ్రామదేవత శ్రీ గోగులమ్మవారి ఆలయం

– శ్రీ పుంతలో ముసలమ్మ ఆలయం

– శ్రీషిర్డి సాయిబాబా మందిరం

– శ్రీ సత్తెమ్మ అమ్మవారి ఆలయం

ఎంత దూరం: తణుకు పట్టణానికి 14 కి.మీ., తాడేపల్లిగూడానికి 28 కి.మీ. అత్తిలి నుండి 4 కి.మీ., మార్టేరు నుండి 15 కి.మీ. బస్సు – ఆటో సౌకర్యం ఉంది.

**– భీశెట్టి లక్ష్మణరావు**

పర్యవేక్షణ : 'మా' డివోషనల్ ప్రోగ్రామ్స్

# మా గీత మీ రాత



## రూ. 500 మీవే కావచ్చు!

ఈ బొమ్మలో ఏదో విషయం ఉంది.. మీ ఆలోచనలకు పదునుపడితే మంచి క్యాప్షన్ రాయొచ్చు.. ఆ క్యాప్షన్ ఇమాజిన్ కి రాసి పంపండి. మంచి క్యాప్షన్‌కి 500 రూపాయల బహుమతి ఉంటుంది. మీ క్యాప్షన్స్ నవ్వించేలా ఉండాలి. క్యాప్షన్ ఎంత సంక్షిప్తంగా ఉంటే అంత బాగా హాస్యం పండుతుందని మీక్కూడా తెలుసు. రండి...500 రూపాయలు మీవే ఎందుకు కాకూడదు?



నా అంత 'బోల్డ్'గా ఎదగండి శ్రీవారు !
అప్పుడేగా...'ఈడు– జోడు' అంటుంది ఈ ఊరు !!

– యం. స్వాతి
ప్రోగ్రామింగ్

Winner of the best Cartoon Caption of Imaagine 8th Issue

# Bindaas 2011

## MAA TV CELEBRATIONS FOR NEW YEAR 2012







# మా కుటుంబం





At the outset I would like to wish you all a very Happy New year 2012.

I come from a humble background and am one (5th) among 6children to my parents. My Father was a Mill worker in Mumbai and we all were born and brought up in the Mumbai city. Everything was fine till the mill labours strike, when many mills were closed down. My father sent the family to our native place of Nizamabad where I continued my studies from 8th to 10th Std before coming back to Mumbai to continue further studies in the college. Those years were very tough where I saw the difficulties faced by my parents and I wanted to do something to bail out my family and be a support to my father. My quest for growth started from there and I became very determined to grow in life.

After completing graduation in Commerce from Mumbai University , I joined as Media Assistant, in RK Swamy BBDO. RK Swamy BBDO is a pioneer in advertising and leading marketing communication, with all the in house facilities right from the creative and media services to Market Research, Event Activation, PR and Social & Rural Communication as also their sister concern HansaVision is a division pioneering in producing the South Indian serials in all the four languages, Telugu, Tamil, Kannada, and Malayalam and where we used to slot the same in various markets.

Few professionals know that RK Swamy BBDO were the first one to introduce the 'daily soap' concept in South India. They started the serial "Vizhudugal" over Doordarshan Chennai, in the afternoon time band. We also successfully marketed "Chandrakanta, Srikrishna, Tahkikat'', famous serials of those days. We conducted many events like, live telecast of Return of Mike Tyson from USA, Michael Jackson World Tour Show in India., many exhibitions in Chennai and Mumbai. I played an active part in all these events. I proudly say that the organization (RKSWAMY BBDO) recognized my sincerity and commitment. They encouraged me to go for further studies by sponsoring my Post-Graduation in Marketing Management from Jamnalal Bajaj Institute of Management Studies (JBIMS) a premier Business School in Mumbai , which I completed successfully in the year 1996.

I learnt all the secrets of the advertising trade there and I got all the required confidence to take more and more responsibilities. I felt myself that I am growing. I had a passion to study further but due to the financial problems I was unable to take up.

What I learnt there is that if you put your best of efforts in any work going down to the grass root level, you are going to acquire full knowledge to completely master the same. Also what I learnt there is if you put sincere efforts, and even if your work is not recognized by the bosses or the organization, you will be compensated by the Almighty.

My association with RK Swamy BBDO was for almost 12 years. Then in the year 2005, I switched to Sahara India, as Senior Manager - Ad Sales to manage the business of West Zone. After a stint of two years in Sahara India, I joined our MAA Television Network Ltd as Group Head in Mumbai on 12th April, 2006 and subsequently I have been promoted as a Regional Head. I am now promoted to the General Manager - Sales & marketing for the Western Region. It is a rewarding experience to share with you all that when I had joined, the region's turnover was Rs.8 Crores and under my leadership, now the Region has grown in a geometrical progression by 7 times within a span of 5 years. I have been awarded with the certificate of excellence as the TOP GEAR performance 2008 - 09, the best sales person of the year 2009 - 2010.

Coming to my personal life, I have a beautiful wife Vanita, Home Maker and have two wonderful children. My Son Siddharth is studying in 9th Standard and daughter Anaika is in 4th standard who are source of inspiration to my life.

I have a message to share with all my maa tv family members that 'every successful person has a painful story. Every painful story has a successful ending. Accept the pain and get ready for success. The only way to do great work is to love what you do and do what you love.

- Ravi Dudugu
Ad-Sales

## 'మా' అమ్మ



ఎందరో మహానుభావులు... అందరికీ వందనాలు... నా పేరు పి. రాజేశ్వర్. నేను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లో. మాది ఒక అందమైన చిన్న కుటుంబం. అందులో అమ్మానాన్నా... ఇద్దరు చెల్లెళ్లు... ఒక తమ్ముడు... ఇంకా నేను. అమ్మ గృహిణి, నాన్న రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయి. నా బాల్యం, విద్యాభ్యాసం హైదరాబాద్‌లోనే గడిచింది. నా మొదటి ఉద్యోగం మీడియాలోనే. ఇప్పటి వరకు 15 సంవత్సరాల అనుబంధం కొనసాగుతూనే ఉంది. నేను మొదటిగా త్రీస్టార్ ఎలక్ట్రానిక్స్ స్టూడియోలో చేరాను. కెమెరా అసిస్టెంట్‌గా పని చేస్తూ కెమెరాకు సంబంధించిన మెలకువలు, అనుభవాన్ని సంపాదించాను. ఒక సందర్భంలో మాటివిలో పని చేస్తున్న ప్రసన్నకూనపరెడ్డి, పచ్చా మధు సహకారంతో మాటీవి సంస్థలో చేరాను. ఇప్పటికి 9 సం॥ అనుబంధం ఉంది. మా టీవి ప్రారంభోత్సవాన్ని ఇప్పటికీ మరవలేను. అలాగే నా సహోద్యోగులతో మంచి సంబంధాలు ఉన్నాయి. మా అనే తల్లి ఇంకా ఎదగాలని కోరుకుంటూ సిబ్బంది ఆరోగ్యమే మా ఆరోగ్యమని, సిబ్బంది సంతోషమే మా సంతోషమని కంటికి రెప్పలా కాపాడుతున్న మా మేనేజ్‌మెంట్‌కి నా కృతజ్ఞతలు. నాకు తెలిసిన దాని గురించి ఎదుటి వారికి చెబితే అది నా ఎదుగుదలకు ఉపయోగపడితే అదే నాకు తృప్తి ఇదే నేను నేర్చుకున్న నీతి, ఇక నా ఎదుగుదలకు కారణమైన తల్లితండ్రులకు మరియు నా మేనత్తకు పాదాభివందనాలు. నా కుటుంబం నా భార్య లక్ష్మి గృహిణి. పాప శ్రీలత, బాబు శ్రీకాంత్, ఇదరూ చదువుకుంటున్నారు. చివరిగా ఒక మాట...

I am not alone... God is with me!

పి. రాజేశ్వర్
కెమేరామేన్

## Pearls of Wisdom

- Swami Maitreya



Do not abuse the life energy by repeated recalls about some petty things of past like failures, enmity with somebody, ill feelings against spouse or neighbor, arguments with boss, misbehavior of a stranger etc.

****

Life is just fun, laughter, love, joy and beauty. Do not make it a serious affair ever. Live your life sincerely but never seriously.

****

To be divine be wakeful and alert in walking, talking, listening, eating, drinking, sleeping and even in mating. Never be unconscious in any activity.

****

The fundamental purpose of God is not to fulfill your wishes but to remove your samskaras and take you towards higher consciousness and Enlightenment.

****

Do it today what you would like to do tomorrow. Do it now what you would like to do today.

****

Work imposed is an energy sucker and the work loved is an energy enhancer.

****

The abundance of wealth is not richness but the abundance of life is richness.

Mind should only think when you want it to think and not otherwise. The most powerful thoughts are possible only when you don't waste your thought.

****

Enjoy the small pleasures of life than chasing the so called bigger ones. Never miss the beauty of simple things around you.

****

Life is joyful and thrilling when participation is 100% and expectation is 0%.

****

*******************************************************************************************************************

## GOD HAS A POSITIVE ANSWER

| YOU SAY | GOD SAYS |
|---|---|
| It's impossible | God says: All things are possible |
| I'm too tired | God says: I will give you rest |
| Nobody really loves me | God says: I love you |
| I can't do it | God says: You can do all things |
| I can't manage | God says: I will supply all your needs |

Believe God is there just for you..

- Tech.Stores

# Must Read …. Wonderful - Just 2 mins……..



Thought 1

When we are born, our mothers get the compliments and the flowers.
When we are married, our brides get the presents and the publicity.
When we die, our widows get the life insurance.
What do women want to be liberated from?

Thought 2

The average man's life consists of :
Twenty years of having his mother ask him where he is going ,
Forty years of having his wife ask the same question;
and at the end, the mourners wondering too.



Thought 3

A Man was walking down a street when he heard a voice from behind,
"If you take one more step, a brick will fall down on your head and kill you."
The man stopped and a big brick fell right in front of him.
The man was astonished.
He went on, and after a while he was going to cross the road.
Once again the voice shouted,
"Stop! Stand still! If you take one more step a car will run over you, and you will die."
The man did as he was instructed, just as a car came careening around the corner, barely missing him.
The man asked. "Who are you?"
"I am your guardian angel," the voice answered.
"Oh, yeah?" the man asked "And where the hell were you when I got married ?"

This is the best!!!

Thought 4

Everyone in the wedding ceremony was watching the radiant bride
as her father escorted her down the aisle to give away to the groom.
They reached the altar and the waiting groom;
the bride kissed her father and placed some thing in his hand.
Everyone in the room was wondering what was given to the father by the bride.
The father could feel the suspense in the air and
all eyes were on him to divulge the secret and say something.
So he announced "Ladies and Gentlemen today is the luckiest day of my life."
Then he raised his hands with what his daughter gave him and continued,
"My daughter finally, finally returned my credit card to me."
The whole audience including priest started laughing.......... but not
the poor groom!



- Ch.Phani Mohan

Distribution

# మా వూరు రంగూన్



నేను పుట్టిన ఊరు రంగూన్...నేటి మయన్మార్...దేశం బర్మా. ఇది బౌద్ధదేశం. బ్రహ్మదేశమని దీనికి పేరు.అక్కడ టేకు ఎంతో మంచి ప్రఖ్యాతి చెందింది. కడుపు చేతపట్టుకొని అమ్మా నాన్న విశాఖ జిల్లా యలమంచిలి గ్రామం నుంచి రంగూన్‌కి వలస వెళ్లారు. అక్కడ నేను పుట్టాను. నాన్న కట్టెలు కొడుతుంటే, వాటిని అమ్మ బొగ్లే బజారులో అమ్మేది.బతుకుబండి బరువై,నా 8వ ఏటనే బొగ్లే బజారులోనే గంపకూలి చేసేవాణ్ణి.బర్మా పిల్లలు చదువుకొనే స్కూళ్లకు మధ్యాహ్న భోజన క్యారేజీలు నా గంపలో పట్టుకెళ్లి వారికి ఇచ్చేవాణ్ణి. ఆ పిల్లల తల్లితండ్రులిచ్చే డబ్బులు (ప్యాలు) తెచ్చి అమ్మకి ఇచ్చేవాణ్ణి.స్కూలు విడిచిపెట్టాక పిల్లలంతా బుద్ధుని పయాలుకు(ఆరామాలు) వెళ్లి 'బుద్ధం శరణం గచ్ఛామి..ధర్మం శరణం గచ్ఛామి..సంఘం శరణం గచ్ఛామి' అని ప్రార్థిస్తూ ఉంటే,వారితోపాటు నేనూ మోకాళ్లపై కూర్చొని ప్రార్థించేవాణ్ణి. చదువంటే నాకున్న శ్రద్ధనూ ఆశనూ గ్రహించి మా అమ్మనాన్నలు నన్ను లూయి వీధిలోని 'ఆంధ్ర మహాజన సంఘం' తెలుగు ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. (రంగూన్‌లో 1911లో ప్రవాసాంధ్రులు స్థాపించుకొన్న పాఠశాల ఇది. ఈ సంఘం 2012 ఫిబ్రవరి నెలలో నూరేళ్ల పండుగ జరుపుకోవడం బర్మా స్థిర నివాసాంధ్రుల తెలుగు భాషాభిమానానికి నిదర్శనం.)పాఠశాలలో 'తల్లీ నిన్ను తలంచి పుస్తకము చేత బూనితిన్' అనే పద్యం రోజూ చదివించేవారు మా రామ్మూర్తి మాస్టారు.పెద్ద బాలశిక్ష, కొత్త ఆంధ్రవాచకం అప్పట్లో మా పాఠ్యాంశాలు.ఒక పీరియడ్ బర్మా భాష బోధించేవారు. తెలుగులో క-ఖ-గ-ఘ-ఙ లాగే బర్మా భాషలో కాజీ-కాగ్వే-గాజీ-గ్యా అక్షరాలు.

### తెలుగు చదువుకు పెద్ద పీట ఖాల్సా హైస్కూలు

నేను పదో తరగతి చదువుకొన్న ఖాల్సా హైస్కూలు సిక్కుల యాజమాన్యంలో నడిచేది. తెలుగు, తమిళం, హిందీ, బర్మీయ భాషలు బోధిస్తూ ఉండేవారు. తెలుగుకు ప్రాధాన్యత ఉండేది. తెలుగు పండిట్ మూర్తిగారుమా మాస్టారు. అప్పట్లో ఆంధ్రదేశం నుండి చందమామ,బాలమిత్ర,ఆంధ్రపత్రిక,ఆంధ్రప్రభ, భారతి లాంటిసాహిత్య పత్రికలు తెప్పించి,మా చేత చదివించేవారు.ఈ నాటి నా అక్షరభిక్షకు ఆనాటి మరపురాని మహోన్నత అక్షయపాత్రలు ఇవే.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా..కళాసాహిత్య సాంస్కృతిక వైభవాల్లో ముందుండేవారు రంగూనాంధ్రులు. ప్రతి తెలుగు పండక్కీ బర్మీయ పెద్దలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి గాంధీ మెమోరియల్ హాల్లోనో, సిటీ హాల్లోనో సత్యహరిశ్చంద్ర,గయోపాఖ్యానం, పల్లెపడుచు లాంటి నాటకాలు ప్రదర్శించి సెహభాష్ అనిపించుకొనేవారు. నేను స్కూలు ఎగ్గొట్టిమరీ వెళ్లి చూసేవాణ్ణి. అక్కడి బర్మా ఆంధ్రులనే కాక జాత్యేతరులను కూడావిశేషంగా ఆకట్టుకొన్న నాటకం సోమరాజు రామానుజరావుగారి 'రంగూన్ రౌడీ'.ఈ నాటకాన్ని సిటీ హాల్లో ప్రదర్శిస్తూ 'రౌడీలకెల్లా రౌడీ- వీడే రంగూన్ రౌడీ' అని గొంగెత్తి పాడుతుంటే చప్పట్లతో హాలంతా దద్దరిల్లేది. ఆ నాటకం ప్రేరణతో నేను 'అహింసా రౌడీ' పేరుతో నాటకం రాశాను.అప్పటికే నేను రంగూన్ 'ఆంధ్రమిత్ర', మలేషియా 'విదేశాంధ్ర' పత్రికల్లో చిన్న చిన్న కథలు, నాటికలు రాసేవాణ్ణి నేను. ఆ నాటక రచన, ప్రదర్శన విజయం సాధించి, మంచి గుర్తింపు పొందాను. ఆంధ్ర బౌద్ధ సమాజం సన్మానించింది. భగవాన్‌బుద్ధుని కాంశ్య విగ్రహాన్ని బహుమతిగా పొందాను.

### కట్టు-బొట్టు

బర్మా మహిళలు జాకెట్, లుంగీ ధరిస్తే, మగవారు చొక్కా,ఆంజీ (లుంగీ) వేసుకొనేవారు.అయితే ఎన్ని భిన్నసంస్కృతుల మధ్య జీవిక సాగిస్తున్నా చీరకట్టు, బొట్టు, గాజులు తప్పక ధరించేవారు. గడపలకు పసుపుకుంకాలు పెట్టి, వాకిట్లో కళ్లాపి జల్లి ముగ్గులు పెట్టడం వంటి ఆచార వ్యవహారాలు కచ్చితంగా పాటించే వారుమన మహిళామణులు.

యుద్ధానికి ముందు,తరవాత బర్మా అంతటా దాదాపు రెండు లక్షలకు పైగా తెలుగువారు ఉండేవారు. తెలుగు భాషకు, సంస్కృతీ సంప్రదాయాలకు తొలిపీట వేసేవారు. ఉగాది, దీపావళి, సంక్రాంతి పండుగలను తెలుగువాళ్లంతా కలిసికట్టుగా జరుపుకొనేవారు. ప్రతి తెలుగులోగిలి పండగ వాతావరణంతో సంబరాలు జరుపుకొనేది. పుణ్యక్షేత్రాల సందర్శనం, నోములు, వ్రతాలు చేసుకోవడం, ఆప్యాయత అనురాగాలతో అనుబంధాలు పెంచుకోవడం, ఆనవాయితీగా ఉండేది. పెళ్లిళ్లు పేరంటాలు అన్నీ మన సంస్కృతి సంప్రదాయ పద్ధతుల్లో జరిగేవి.

### కాందిశీకునిగా...

అనుబంధాలు, ఆత్మీయతతో కష్టపడి ఆస్తులు సంపాదించుకొని, పెంచుకొని రంగూన్‌లో తెలుగువారి జీవనవిధానం రోజూ ఓ పండుగలా సాగిపోతుండగా హఠాత్తుగా 1962లో విప్లవ ప్రభుత్వం బర్మాను కైవసం చేసుకుంది.తరతరాల భారతీయుల మీద లెక్కలేనన్ని ఆంక్షలు విధించింది.బర్మా పౌరసత్వం ఉన్నవారు తప్ప,మిగతావారు బర్మాలో సంపాదించిన స్థిరచరాస్తులు బర్మాలోనే విడిచిపెట్టి తమ తమ దేశాలకు వెళ్లిపోవాలని శాసించింది. ఆ వార్త అశనిపాతమైంది. బర్మా ఆంధ్రులు కకావికలమయ్యారు. నాకు బర్మా పౌరసత్వం లేదు. బుద్ధుడి పగోడాలు (ఆరామాలు), ఐరావతి నది విహారాలు, గాంధీ మెమోరియల్ నాటకాలు; రాక్సీ, గెయిటీ, జమాల్ థియేటర్లు, దేవదాసు, పాతాళభైరవి,మల్లీశ్వరి, మొగల్ ఇ ఆజామ్..సినీ సరదాలు...మొహింగా, కౌస్వే లాంటి బర్మావారి మధుర వంటకాల రుచులు, ఖాల్సా హైస్కూలు స్నేహబంధాలు, 'అప్రాప్త మనోరంజని మైత్రిహస్తాలు...అన్నీ వదులుకొని అల్లుకొన్న బంధాలు చెరిగిపోగా, పెనవేసుకొన్న మమతలు మాసిపోగా-ఒకనాడు రంగూన్ బొగ్లే బజారులో గంపకూలినైన నేను మరల బతుకుబండి లాగడం కోసం 1964 జులై 29న బ్రహ్మదేశం వదిలి అమ్మదేశం (యలమంచిలి) చేరాను కాందిశీకునిగా...



**- భీశెట్టి లక్ష్మణరావు**

పర్యవేక్షణ : 'మా' డివోషనల్ ప్రోగ్రామ్స్

# ఒకే వేదిక... రెండు పండుగలు...

★ మా మ్యూజిక్ అవార్డుల ప్రదానం ★ మా గోల్డ్‌కి శ్రీకారం ★ ఆనందోత్సాహాల మధ్య ఓ పర్వదినం.

మార్పు మినహా ఏదీ శాశ్వతం కాదు. ఇవాళ ఉన్నట్టు రేపటి రోజున ఉండదు.. రేపు ఉన్నట్టు ఆ తరవాతి రోజుల్లో ఉండదు. నిలబడిన చోటే ఉంటే పరుగుపెట్టలేం సరికదా..కనీసం కదల్లేం. మనం ఉన్నది సరైనదేఅనుకుంటే ముందు ఏముందో ఊహించలేం. ఒకసారి ముందడుగంటూ పడిందంటే..అది ఎన్నో మైళ్ల దూరాన్ని దాటడానికి, ఎన్నో మైలురాళ్లని పలకరించడానికి ఆరంభమవుతుంది. ఈ మార్పులతో కూడా ప్రయాణం వల్లే పాత రాతి గుహలన్నీ పాలరాతి గృహాలయ్యాయి. అనంత కాలగమనం మలుపు తిరిగిన ప్రతిసారీమార్పు సుస్పష్టగా కనిపిస్తుంది. మనం ఆశించేవి కొన్నయితే, మనం ఊహకందనివి ఇంకొన్ని! నిరంతరం రగిలే తపన, కొత్తది ఏదైనా సాధించాలన్న ఆలోచన ఎన్నెన్నో కొత్త ఆవిష్కరణలకు నాంది పలికింది. ఎన్నిదశాబ్దాలు గడుస్తున్నా ఈ సూత్రం నేటికీ ఎన్నో రంగాలకు ఆదర్శవంతంగా నిలుస్తోంది. గతం పునాదిపై నిర్మించే ఎన్నో భవిష్యత్ భవనాలు ఎన్నో మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి.

మనం పనిచేస్తున్న టీవీ రంగానికి ఈ సూత్రం ఒక్క రవ్వ ఎక్కువ వర్తిస్తుంది. ఎందుకంటే ప్రేక్షకుడి అభిరుచి కొన్నేళ్ల తరవాత ఎలా ఉండబోతోందో మనం ఈనాడే ఆలోచించి పెట్టుకోవాల్సినంత అవసరం ఇప్పుడుమనకు కనిపిస్తోంది. పోటీ ఎంతగా పెరుగుతున్నా ఆదినుంచీ నమ్ముకున్న నాణ్యత సిద్ధాంతాన్ని తిక్రరణశుద్ధిగా నమ్ముతున్న మాటివి విలక్షణ వినోదంతో మున్ముందుకు దూసుకుపోతోంది.వినోదాన్ని కొత్త మార్గంలోకి మళ్లించి, ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించిన ఛానెల్ 'మా' ఒకటి రెండుగా మారి, రెండు నాలుగై అశేష అభిమానుల ఆశీస్సులతో తన స్థానాన్ని నిలుపుకుంటూ వస్తోంది.ఇప్పుడు మరో ముందడుగు వేసింది మా. ఇప్పటి వరకు సినిమా రంగంలోని వివిధ విభాగాల్లో విశేష ప్రతిభ కనపరచిన సాంకేతిక నిపుణులకు అవార్డులు ఇస్తోంది.ఇప్పుడు సంగీత పరంగా ప్రతిభావంతులైనవారికి అవార్డులివ్వడం ఆరంభించింది. మాటివి చరిత్రలో మరో విశేషం ఏమిటంటే - 24 క్యారెట్ల స్వచ్ఛమైన నాణ్యమైన వినోదాన్ని అందించే మా గోల్డ్ ఛానెల్ ముస్తాబవుతోంది. ఇవన్నీ మనం ఎంతగానో సంతోషించదగ్గవి. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగుతూఉండాలని మన ఇష్టదైవాల్ని కోరుకుంటూ, దానికి వ్యక్తిగతంగా ప్రతిఒక్కరం శక్తివంచన లేకుండా శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఛానల్‌తో పాటు మనం కూడా విజేతలమవుదాం.



# Wikipedia.org

Wikipedia is a free online encyclopedia that anyone can add to or edit. The site was launched in early 2001 and has since grown to include millions of articles in dozens of languages including Telugu, Tamil, Hindi, etc. Despite concerns about the quality of openly editable information, Wikipedia has become one of the most popular online resources—statistics put Wikipedia as one of the most-visited Web site in the world, behind sites such as Facebook, Google and eBay. Article topics range from the very broad to the highly specific, and the site offers tools to organize information into various content areas—such as "academic disciplines" and "glossaries"—with numerous topic breakdowns within each category. Each article contains any number of links to other Wikipedia articles or to external resources.

Wikipedia has become a primary research tool of college students—many students begin researching a topic at Google, and Wikipedia articles are often one of the first search results. At the same time, faculty and researchers increasingly turn to the site, though perhaps with a more critical eye. At some institutions, steps have been taken to limit the use of the site—after several students repeated the same inaccurate data from a Wikipedia article. Meanwhile, some academics have embraced the site as an educational tool. Faculty at Oberlin College and Columbia University, among others, have created assignments in which students create or edit Wikipedia articles to learn how to write neutral, expository text and to experience the process of peer review and revision.



Through keyword searches, users locate and read articles, access photos and other graphics, and follow hyperlinks to resources related to the topic at hand. On certain Wikipedia pages, flags indicate if an article is out-of-date, for example, or contains no references, alerting users that the content might be less trustworthy than material on un-flagged pages. The site also invites anyone to be a contributor. Although Wikipedia encourages contributors to create accounts, registration is not required. Users can edit or create entire articles, make changes to individual sections of articles,

change the structure of an article, add images or links—all with the understanding that everything in Wikipedia can be changed by other users. The exceptions are articles that are "protected," a status assigned to entries that are targets of vandalism (intentionally posting inaccurate or defamatory information) or that frequently spawn ongoing disagreements among contributors. Pages that fall under protection include "Al Gore" and "Darfur conflict," but topics including "Mark Twain and "Chevrolet" are also protected. Wikipedia users with administrator rights have the authority to

assign or remove protection status, delete pages, and block individual users from editing articles. Protected (and semi-protected) pages require users to meet certain conditions to make edits. To change a semi-protected page, for example, a user must have been registered

for at least four days. A Discussion tab for each article provides a venue for users to discuss that article, its history and structure, and ways to improve it. Many articles (or sections of articles) are inherently contentious, and the Discussion tab is a place where users can have a sidebar conversation about why certain edits to the article have been made or what information might expand an article's value without expressing a bias. The Discussion tab serves to fill a gap that necessarily exists given that contributors are disconnected from one another.

Wikipedia puts control into the hands of users, who decide what topics are covered and at what depth. An emergent term or an obscure idea not found in a dictionary or a traditional encyclopedia can easily show up in Wikipedia, and the length of an article indicates community interest in the topic. For any wiki to be worthwhile, the community of participants must work on a foundation of trust and openness; Wikipedia is an example of what can be accomplished by a disparate group of individuals, with a shared interest in a topic, working on such a foundation. Wikipedia offers extremely timely and always changing information—the site can reflect the current scholarship on a topic or, as in the case of the 2004 Indian Ocean tsunami, can present a nearly up-to-the-minute account of an unfolding event. An important part of academic training is seeing how knowledge is created and understanding that it is dynamic, evolving over time based on the contributions of many individuals. Wikipedia provides a considerable measure of transparency about the provenance of information, allowing us to witness and take part in this evolution.

Traditional encyclopedias undergo stringent review. Wikipedia forgoes the review requirement in favor of timeliness and the ability to include anyone who wants to contribute. As a result, every article is only as good as those who have taken the time to write or edit it, and quality across the site is uneven. Topic selection and coverage more accurately reflect community interest than academic value. Although Wikipedia's ability to evolve as information changes is beneficial on one level, it also means that even if an article is deemed reliable, citing it as a source is problematic because it could change at any time.

Unlike any medium that preceded it, the Internet facilitates user-created content, and Wikipedia demonstrates that such content has the potential to be substantive and valuable to the community at large. Due at least in part to the success of Wikipedia, numerous other wiki-based projects have appeared, reflecting burgeoning demand among creators and consumers for user-created content. At the same time, even as Wikipedia's content and usage grow, organizers of the site continue to address questions about accuracy and neutrality. Concerns about the quality of content prompted Larry Sanger, one of Wikipedia's cofounders, to launch Citizendium, designed, according to the site, to "improve on the Wikipedia model by adding 'gentle expert oversight' and requiring contributors to use their real names."

P.S: Wikipedia articles are user-created with or without references to available literature on individual subjects. So taking Wikipedia articles as references is as per your own discretion.

- Swapnesh Chintala
Monitering

# తెలుగింత గిలిగింత

- దేశభాషలందు తెలుగు లెస్స అంటే అది విని 'అన్ని భాషల్లో మన టెల్గు అంత లెస్‌గా ఉందేమో' అని డౌట్ వచ్చింది ఓ వయ్యారికి!
- శ్రీశ్రీవారు 'పదండి ముందుకు పదండి తోసుకు..' అంటే ఆయన అదేదో రాబోయే రోజుల్లో బస్సు ప్యాసింజర్ల కోసం రాశారని ఊహించుకున్నాడో ఆసామి.
- 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు..' అని శ్రీ కృష్ణశాస్త్రివారు అంటే ఇది మా కోసమేమో అనుకుని కొందరు హీరోయిన్లు ఐటెం సాంగ్స్ ఆడేస్తున్నారు.
- 'కృష్ణా ముకుందా? మురారి?' అని డౌట్‌ఫుల్‌గా పాట పాడేవాళ్లున్న రోజులివి.
- అంతెందుకు? పెద్ద బాలశిక్ష అంటే పెద్ద బాలలలకు వేసే శిక్ష అనుకునే వాళ్లూ ఉన్నారు.



తెలుగు భాష విషయంలో మన టెల్గువాళ్లు ఎందుకిలా తయారవుతున్నారు? ఇద్దరు తెలుగు వాళ్లు కలిస్తే ఇంగ్లీషులో మాట్లాడుకుంటారన్న నానుడి ఉండనే ఉంది. దీనికి గర్వించాలో బాధపడాలో డైలమాలో ఉన్నాం. విషయానికొస్తే... ప్రాచీన కాలం నుండే మన వాళ్లు పరభాషా ప్రేమికులు. మన టెల్గు భాషని 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని గర్వంగా చెప్పుకునే వాళ్లు అప్పట్లో. తెలుగు కవులకు, కళాకారులకు నిలయంగా చెప్పుకునే తెనాలిని 'ఆంధ్రా ప్యారిస్' అని పిల్చుకుని ముచ్చటపడిపోయారు. సినీనటుడు చలంను 'ఆంధ్రా దిలీప్' అనీ, ఇంకా కొందరిని ఆంధ్రా అమితాబ్ అనీ, ఆంధ్రా బిర్లా అనీ పిలుచుకునే ముచ్చట మనవాళ్లది.

మాయాబజార్ సినిమా వస్తే బజార్ ఉర్దూ పదమైనా సందేహించకుండా తెలుగులో కలిపేసుకుని ఆనందించారు. ఇంక ఇప్పుడయితే ముంబయి నుంచి వచ్చిన విలన్లకు, హీరోయిన్లకు పెద్దబాలశిక్ష అవసరం లేకుండానే భాష నేర్పేస్తున్నారు మన దర్శక నిర్మాతలు.

పాతదనాన్ని పాతేయండి... కొత్త నీరుకు స్వాగతం పలకండి అనే నానుడి అపార్థం చేసుకుని కొత్తగా వచ్చిన వాళ్ల మాయలో అమ్మను మర్చిపోతామా? ఇంటి డాబా మీద కొత్త గదులు వేయాలంటే పునాదులు మార్చేస్తామా?

అమ్మకు, ప్రకృతికి ఎలా ప్రతి సృష్టి లేదో మాతృభాషకు కూడా అంతే అన్న చిన్న విషయం మన తెలుగువాళ్లకు బోధపడదెందుకు?

తెలుగింత గిలిగింత కావడానికి మచ్చుక్కి ఇక్కడ కొందరిని మననం చేసుకుందాం.

- తెలుగు భాషకు గొడుకు – గిడుగు.
- ఆధునిక తెలుగుకు అడుగుజాడ – శ్రీ గురజాడ.
- విశ్వనాథుని వేయి పడగలు తెలుగు సారస్వతానికి వేయిజిలుగులు.
- శ్రీశ్రీ కవితల్లో అగ్నికణాలు చలం రచనల్లో అరుణోదయ కిరణాలు.
- అమ్మ పాడే జోలపాట రఘురామయ్య ఈలపాట.
- పదకవితా పితామహ అన్నమయ్య... నీ కీర్తనలతో మా జన్మధన్యమయ్యె..!
- అభ్యుదయ రచనలలో చలం ఎప్పటికీ అచంచలం.
- హృదయ రవళి మధుర మురళి శ్రీ బాలమురళి.
- తెలుగు చిత్రాల్లో వసంతాలు... వేటూరికే సొంతాలు.
- దర్శక యశస్వి కాశీనాథుని విశ్వనాథుడు మన కళాతపస్వి.
- ప్రతిభాశాలి భానుమతి... పెంచింది తెలుగు చిత్రాల పరపతి.
- పాటల పర్ణశాల పద్మశ్రీ ఘంటశాల.
- రాజబాబు హాస్యాలు... ఇంతలు వింతలు గిలిగింతలు.

ఇంకా ఎందరెందరో తెలుగు మహానుభావులు... అందరికీ వందనాలు.

విశాఖ తీరాన సాగే అలలు... శ్రీశైల క్షేత్ర శివుని లీలలు... ఓరుగల్లు కట్టడాల వైభోగాలు... ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ధగధగలు... ఏడుపాయల జాతరలో కిలకిలలు... కృష్ణాగోదావరిలో పారే గలగలలు... మా కట్టమైసమ్మ మిలమిలలు... రతనాల సీమ తిరుపతిలో తళతళలు... కాకినాడ రేవులోని కళకళలు...

ఇవన్నీ కావా తెలుగు వాళ్ల ఆనవాళ్లు!

తెలుసుకుంటే... ప్రతిరోజూ పూస్తాయి వసంతాలు!!

తెలుగోడి హాస్యాలు... తెలుగు సినిమా సన్నివేశాలు... తెలుగు వాడి ఆవేశాలు... తెలుగు భాషలోని తియ్యందనాలు... తెలుగు మహామహులకు ఇవే వందనాలు.

ఇదంతా రాసి ఒక అచ్చమైన తెలుగువాడిగా... నన్ను నేను 'ఆంధ్రా బెర్నాడ్ షా' అనుకుంటా. ఎందుకంటే... పేరులో షా ఉందిగా!

ఇది జస్ట్... తమాషా!!

-A R K Shastry
Programming

## నవ్వులు

రమేశ్ ఈమెయిల్ చేయడాన్ని రహస్యంగా తొంగిచూస్తున్న వెంగళయ్య...
"ఒరేయ్ రమేశూ... నీ మెయిల్ పాస్‌వర్డ్ నాకు తెలిసిపోయిందిలే.." అన్నాడు.
దానికి రమేశ్ కంగారుపడి... "ఏంటో చెప్పు చూద్దాం..." అన్నాడు గంభీరంగా.
"ఐదు స్టార్స్ కదా...!" గొప్పగా చెప్పాడు వెంగళయ్య!

డాక్టర్ – మాట పడిపోయిన పేషెంట్ పరిస్థితి ఎలా ఉంది సిస్టర్...
సిస్టర్ – ఇవాళ ఉదయం మొదటిసారి నోరు తెరిచాడు డాక్టర్
డాక్టర్ – ఓ గ్రేట్... ఏం మాట్లాడాడేంటి?
సిస్టర్ – ఇంత దరిద్రమైన హాస్పిటల్ నా జన్మలో చూళ్లేదు అన్నాడండీ...!

## కవి'తలలో' ఏముంది ?

పుణ్యం అంటే
ఎవరికీ ఇబ్బంది కలిగించని
బ్రతుకూ, చావూ

మనిషయినా
మైనపు వత్తి అయినా
శీర్షాన కొవ్వు కరిగితేనే
వెలుగిచ్చేదీ.. వెలుగులోకొచ్చేదీ ..

బ్యాంకులో ఉద్యోగం చేసే వాళ్ళందరూ
కామర్స్ గ్రాడ్యుయేట్లు కాదు
విమానాల్లో విహరించే వాళ్ళందరూ
విజ్ఞానానికి ఉదాహరణలు కాదు
అచ్చులోకి వచ్చే ప్రతి అక్షరం
సాహిత్యం కాదు

గుండెల్లో బడబాగ్నిని దాచుకుంటే
బైటికి ఉబికే నీరు ఉప్పునీరే
అది మనిషయినా సరే
సముద్రం అయినా సరే ..

– రాజా
ప్రోగ్రామింగ్

## Miser's Last Wish

There was a man who had worked all of his life and had saved all of his money. He was a real miser when it came to his money. He loved money more than just about anything, and just before he died, he said to his wife, "Now listen, when I die, I want you to take all my money and place it in the casket with me. I wanna take my money to the afterlife."

So he got his wife to promise him with all her heart that when he died, she would put all the money in the casket with him.

Well, one day he died. He was stretched out in the casket, the wife was sitting there in black next to her closest friend. When they finished the ceremony, just before the undertakers got ready to close the casket, the wife said "Wait just a minute!" she had a shoe box with her, she came over with the box and placed it in the casket.

Then the undertakers locked the casket down and rolled it away.

Her friend said, "I hope you weren't crazy enough to put all that money in the casket."

She said, "Yes, I promised. I'm a good christian, I can't lie. I promised him that I was going to put that money in that casket with him."
"You mean to tell me you put every cent of his money in the casket with him?"

"I sure did, " said the wife. "I got it all together, put it into my account and I wrote him a check."

- Purna
Admin

## new maa mates



A.Rajiv
New Business Development



N.V.Ravi Prasad
Commercial & Scheduling



K.Hemantha.S.Reddy
Accounts



Nithin Arjun Kondi
Ad-Sales



D.Saritha Rani
Accounts

# గెలుపు మీదే (ఆలోచించి ఆచరిస్తే)

1) నీకెన్ని తెలివితేటలున్నా , నీ పై అధికారికి నచ్చకపోతే అవి వృధా. అలాగే నీలో మంచి గుణాలెన్ని వున్నా అవి నీ భర్త గానీ, భార్య గానీ, ఇతర కుటుంబ సభ్యులు గానీ వాటిని గుర్తించకపోతే వృధా.

2) వాదన వల్ల గెలుపు రాదు. గొడవ మాత్రమే వస్తుంది. వాదనలో ఓడిపోయిన వాడు తాత్కాలికంగా ఓటమిని ఒప్పుకున్నా అభిప్రాయాన్ని మార్చుకోడు. పైగా తన అభిప్రాయాన్ని బలపర్చుకోవడం కోసం మరింత పటిష్టమైన వాదనను ఎన్నుకుంటాడు

3) మైక్‌టైసన్ ని గెలవాలనుంది. కానీ నీకు కుడిచెయ్యి లేదు. ఎలా గెలుస్తావ్ ? 'గజబంధం' నేర్చుకో. అందులో నీ ప్రత్యర్థి నిన్ను కింద పడెయ్యాలంటే నీ కుడి చెయ్యి పట్టుకుని తిప్పాలి. పోటీ జరుగుతున్నంత సేపూ టైసన్ నీ కుడిచెయ్యి గురించి వెతుకుతూనే వుంటాడు. నువ్వు గెలుస్తావు. ఆ మాత్రం నమ్మకం నీ మీద నీకుంటే దేవుడు పెట్టిన కష్టాలను కూడా గెలవగలవు.

4) ఒక దెయ్యమూ, ఒక భూతమూ నీ శక్తి ని తగ్గించేస్తాయి. దెయ్యం పేరు చిరాకు. భూతం పేరు కోపం.

5) గెలుపంటే మంచి పేక ముక్కలు పడడం కాదు. పడిన పేక ముక్కలతో సరిగ్గా ఆడగలగడం.



(యండమూరి రచనల నుండి)
సేకరణ : రాజా

# పొడుపు కథలు

## ఈ సరదా పొడుపు కథలని విప్పండి.

**పేజి నెం 23 లోని జవాబులతో సరి చూసుకోండి.**

- శంషాబాద్ దగ్గర వుందానగర్, దాని పేరేమిటి ?
- చింతల్ బస్తీలో ఆనందనగర్ దగ్గరలో ఉన్న ఏ.ఎన్.ఆర్ సూపర్ హిట్ సినిమా పేరేమిటి ?
- రోల్స్ రాయ్స్ కారుకి ఆ పేరెందుకు పెట్టారు ?
- గోల్ కొండలో లేని "గోల్" ఎక్కడుంది ?
- నగరం నడిబొడ్డున కర్ర పూలు విరిసేదెక్కడ ?

## హైదరాబాదు (డు) స్పెషల్



– జె ఎస్ ఆర్ మూర్తి -(మా ఫ్యామిలీ క్లబ్)

# SUDOKU



## Last Issue's Sudoku

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 6 | 3 | 4 | 9 | 8 | 5 | 1 | 7 |
| 9 | 1 | 5 | 2 | 7 | 6 | 8 | 3 | 4 |
| 7 | 4 | 8 | 1 | 3 | 5 | 6 | 9 | 2 |
| 8 | 3 | 7 | 5 | 6 | 1 | 4 | 2 | 9 |
| 1 | 5 | 6 | 9 | 4 | 2 | 3 | 7 | 8 |
| 4 | 9 | 2 | 7 | 8 | 3 | 1 | 5 | 6 |
| 3 | 7 | 9 | 8 | 5 | 4 | 2 | 6 | 1 |
| 5 | 2 | 4 | 6 | 1 | 7 | 9 | 8 | 3 |
| 6 | 8 | 1 | 3 | 2 | 9 | 7 | 4 | 5 |

Last Issue Winner: G. Srinivasa Rao Dept.: Commercial

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 3 | | | 1 | | | | |
| 8 | | | 2 | | | 4 | | |
| 4 | | | | | 5 | | | |
| | | 4 | | | 7 | 3 | 8 | |
| | 8 | | | 3 | | | 4 | |
| | 1 | 2 | | | | 7 | | |
| | | | 8 | | | | | 9 |
| | | 9 | | | 2 | | | 4 |
| | | | | 5 | | | 2 | 3 |

Solved Puzzle will be published in Next Issue

- Swapnesh Chintala
Monitering

# నా డైరీకి మరో పేజీ... ఎమోషనల్‌గా వుండే లాజికల్ గోల

మొన్న శనివారం సాయంత్రం మా చినతాతగారి మనుమడు, అంటే బాబాయ్ కొడుకు, కూతురు పుట్టిందని సంతోషంగా ఫోన్ చేసాడు. ఫోన్ పెట్టేసి నేను అదే విషయాన్ని మా ఆవిడతో “మరో మహాలక్ష్మి ఇంటికి వచ్చింది” అని చెబుతుండగా... ఎవరు నాన్నా అని మా అబ్బాయి అడిగాడు. భరత్ బాబాయి అన్నాను. ఏ భరత్ బాబాయ్ అన్నాడు! ఏమని చెప్పాలి, ఎలాగూ వాడికి ఎవరూ తెలియదు కాబట్టి భరత్ అంకుల్, మన ఊర్లో శివాలయం వీధిలో వుంటారు కదా వాళ్ళు అని చెప్పా. మన ఊర్లో శివాలయం వీధి, భరత్ బాబాయి ఇల్లూ... రెండూ తెలీవు నాకు, నువ్వు నాకు ఎప్పుడూ చూపించలేదు కదా అన్నాడు విసుగ్గా, మా వాడికి మా పల్లె అస్సలు తెలియదండి అని గొప్పగా చెప్పాలో, వాడి విసుగుకి సిగ్గుపడాలో అర్థం కాలేదు. కాని Cartoon network లో పేర్లకన్నా ముందు వీడికి మన బంధువుల పేర్లు చెప్పాలి, Kukatpalli నుంచి IMAXకి వెళ్ళే దారికన్నా ముందు మన ఊర్లో ఉన్న ఆ నాలుగు వీధులు చూపించాలని మాత్రం అనిపించింది. I want to give qualitative life to my children అన్న మనందరి జీవితాలలోని ముఖ్యమైన అజెండాలో ఆ quality of life definitionని కరెక్ట్‌గానే అర్థం చేసుకున్నామా లేక మన బిజీ జీవితాలకి అనుగుణంగా అర్థాన్నే అలా మార్చుకున్నామా అనిపించింది. ఏదో సినిమాలో MS నారాయణ గారు డైలాగు చెప్పినట్టు .. అసలు ఏం జరిగింది.. జరుగుతోంది.. నాకు తెలియాలి.. తెలియాలి... అని ఏదో ఆలోచిస్తూ నిద్రలోకి నెమ్మదిగా జారుకున్నా...

సాయంత్రం నాలుగు గంటలు దాటింది. చెక్కబ్యాట్, రబ్బర్ బాల్ పట్టుకొని హైస్కూల్ గ్రౌండ్‌కి బయలుదేరాం., శివగాడు బౌలింగ్ నేను బ్యాటింగ్. అప్పారావు టీ కొట్టులో తిన్న బెల్లంరొట్టె బలం అంతా ఉపయోగించి లాగి కొట్టా... అంతే, శివగాడి తలపై నుంచి చంద్రమ్మగారి పెరటి తలుపుకి బాల్ తగిలింది.... siiiiix....siiiiix అని అరిచాడు, ఆ అరుపుల బలుపులోంచి బయటికి వచ్చేలోపే చంద్రమ్మ అరిచింది... “ఒరేయ్ ఎవడ్రా...” అని. (DTS, Dolby లాంటి సౌండ్‌సిస్టమ్స్‌కి RDX లాంటి పేలుడు పదార్థాలు కనుగొనడానికి స్ఫూర్తి మా చంద్రమ్మే అని మా గ్యాంగ్‌కి బాగా నమ్మకం) ఇంకేముంది వికెట్స్ పీకి అందరం PT ఉషలు అయ్యాం. ఇంతలోనే Shoot him... right corner... finish... finish... అని గట్టిగా అరుపులు. చంద్రమ్మ?? ఇంగ్లీష్?? టక్కున లేచి చూసా – పిల్లల గదిలో monster killing video game ఆడుతున్నారు... ఇల్లు దాటకుండా, ఒళ్ళు అలవకుండా ఇంట్లో ఆడే ఆటలు ఏం ఆటలండి. అవి పోనీ, దూరంగా ఉన్న గ్రౌండ్‌కి పంపిద్దామంటే ఈ ట్రాఫిక్ భూతం నుండి తప్పించుకొనే helicopter కొనిచ్చే ఆర్థిక స్తోమత నాకు లేకపోయే. ఏంచేస్తాం మన పిల్లలకి Social learning with peer group at play అనే conceptకి access అస్సలు లేదు అనుకున్నా. వాళ్ళు మాత్రం ఏం చేస్తారు? మా ఫ్లాట్స్ మాస్టర్ ప్లాన్‌లో ఉన్న ప్లేగ్రౌండ్ చూసి చాలా సంబరపడ్డారు కానీ అది రియాలిటీలో చూస్తే నా సైజువాళ్ళు ఇద్దరు నిలబడితే మూడవ వాడు దూరటానికి చోటు వుండదు. అందుకే మా వాళ్లకి ఇల్లే పెద్ద గ్రౌండ్. ఆటలంటే వీడియో గేమ్స్ మాత్రమే. ఈ ఆలోచనలన్నీ నిద్రలోనే!

మళ్లీ పిల్లలు గొల్లుమన్నారు. Shoot... finish... finish him... సౌండ్ తగ్గించండిరా అని నా నిద్ర చెడిపోకుండా అరిచా! అయినా తగ్గించరని తెలిసి లేచి డోర్ క్లోజ్ చేసి మళ్లీ పడుకున్నా...

అవి పండగ రోజులు. కరణంగారి చావిడ్లో రాత్రికి హరిశ్చంద్ర నాటకం ఆడుతున్నారని వూరు దండోరా విన్నాను. టీ కొట్టు అప్పారావుగాడు చంద్రమతి, నా ఫాస్ట్‌బౌలర్ (శివగాడు) నారదుడు, మా ఊర్లో అంత అందగాడులేక హరిశ్చంద్రుడిని మాత్రం పక్కూరి నుండి చేబదులుకి తెచ్చేవాళ్ళు (చేబదులు అని ఎందుకన్నానంటే వాళ్లకి అప్పారావు అంత గొప్ప హీరోయిన్ లేక మేము చంద్రమతిని చేబదులు ఇచ్చేవాళ్ళం) నాటకం ఆరు గంటలకి మొదలయ్యింది. భక్త యోగ పదన్యాసి... వారణాసి అన్న పద్యం ముగియగానే లేచి గంతేసి, వీల వేయటానికి ట్రై చేసి మా నాయనమ్మ ఇచ్చిన ఒక రూపాయి హార్మోనియం మాస్టర్‌కి విరాళం ఇచ్చేశాను. business sense లేని రోజులు పాపం టికెట్ లేకుండానే నాటకం ఆడేసేవాళ్ళు, కాటి శీను వచ్చేపాటికి రాత్రి పదకొండు దాటేది ..మాయ మేయ జగమంటే పద్యం వచ్చేపాటికి నాకు నిద్రకూడా అయిపోయేది. ఇంతలోనే కుస్సుమని పేద్ద శబ్దం... హరిశ్చంద్రుడి రాగమా లేక మా ఊరి మీటర్ గేజు చిన్న రైలుబండి హార్న్ అని లేచి చూసా. pressure cooker whistle kitchenలో, మళ్లీ పడుకున్దామనేలోపే నాన్నా..నాన్నా..నాన్నా అన్న కేకకు మత్తుగా లేచి చూసా. మా చిన్నది I Pad పట్టుకొని Barbie beautification app download చెయ్యమని అడుగుతోంది. అబ్బ ఇదంతా కలలోనా అని లేచా. పక్కరూమ్‌లో మా చెల్లెలి కూతురు మామయ్యా నాకూ ఐఫోన్ కావాలి angry birds ఆడుకుంటా ప్లీజ్ నీఫోన్ ఇవ్వవా అని అడుగుతోంది. మా అబ్బాయి వచ్చి Kung fuPanda DVD తెమ్మని చెప్పి వారం దాటింది. ఇంకా ఎందుకు తేలేదని నాతో గొడవ.. చివరగా మా ఆవిడ ఎల్లుండి సోమవారం స్కూల్‌లో తెలుగు story narration వుంది ఇంటర్నెట్‌లోంచి ఒకమంచి తెలుగు story డౌన్లోడ్ చెయ్యమని ఆర్డర్... video game I PAD / i phone / తెలుగులో ఒక కథకి ఇంటర్నెట్ డౌన్లోడ్.

చిన్ననాటి హరిశ్చంద్ర నాటకంలోంచి నేటి మన యాంత్రిక జీవిత నిజానికి మత్తుగా వచ్చి, మావాడి కోసం ఓ మంచి తెలుగు స్టోరీ సెర్చ్ చేసి డౌన్లోడ్ పెట్టా. కంప్యూటర్ ముందు కూర్చున్నా గాని ఏదో ఆలోచన నన్ను తొలుస్తోంది. కొండపల్లి కర్రబొమ్మలతో పెళ్లి ఆట ఆడుకొనే ఆడపిల్లల్ని ఇంక చూడమా? barbie beautification app లే రాబోయే తరాలకి Ethinic గేమ్‌లా? గ్రామం అంటే శిల్పారామంలో వున్న డమ్మీ గ్రామమేనా? ఇదేదో తేడాగా వుందిగానీ ఎంత తేడానో కరెక్ట్‌గా తెలియడంలేదు, ఇంతలో స్టోరీ డౌన్లోడ్ అయ్యింది, మా వాడిని పిలిచి అనగనగా ఒకవూరు ఆ ఊర్లో ఒక ”బురక్రథ” చెప్పేవాడు అని మొదలెట్టా... అంటే some one who tells story about head? కదా నాన్నా? అన్నాడు!! పట్నం బతుకులు, ఇంగ్లీష్ చదువులు కదా... అంతకన్నా ఎక్కువ లోకజ్ఞానం మనం ఆశించకూడదు అని... నేను చెబుతున్న కథ మధ్యలో వాడి యక్షప్రశ్నలకు నాకు క్లియర్‌గా అర్థమయ్యింది ఏంటంటే... ఇది మామూలు తేడా కాదనీ, సంస్కృతి, సంప్రదాయాల దౌర్భాగ్యానికి అత్యంత వేగంగా చేర్చే హైవేలో ఉన్నామని..

కొంచెం కంకరరోడ్లు దాటే గ్రామాలూ, మట్టి ఇళ్లలో జీవితాలు, బురదపొలాలు కూడా మన పిల్లలకి అవసరం అనిపించింది. లేదంటే భవిష్యత్తు భయానకం అని బాగా అర్థమయింది. ఆ కథని కాస్త మా ఆవిడకి అప్పజెప్పి రాబోయే రెండేళ్లలో ఇప్పటికే ప్లాన్ చేసిన singapore, malaysia లతో పాటుగా ఇంకా చెప్పాల్సిన / చూపించాల్సిన / వినిపించాల్సిన / తాగించాల్సిన / తినిపించాల్సిన విషయాలు చాలా వున్నాయని, మన ఆఫైసల్స్‌లో KRA లు లాగా పిల్లల KA (key areas) రాయటం మొదలెట్టా....పెద్ద లిస్టే వచ్చింది. ఓపికతో చదవాలి మరి......

మా దగ్గరి భంధువుల, స్నేహితుల పేర్లు, వారి ఊర్లు, సంక్రాంతి తిరునాళ్లు, అమ్మవారి జాతర, పులివేషం, పోస్ట్‌కార్డు, ఐదుపైసల నాణెం, పదిపైసల స్టాంప్, మంగళవారం చిన్నబజారులో కొండ సంత, నారుమడి, వుడుపు కూత, పంటకోత, దసరా పాట, సవ్వారిలో పెళ్లికూతురు, నూర్పుకళ్ళం, బండి ఇల్లు, బుర్రకథ, పౌరాణిక నాటకం, గంగిరెద్దు పలుకు, నాయుడుగారి పాత రైస్ మిల్లు, మునసబుగారి కోళ్ల ఫారం, co-operative diary form, పంచాయతి ఆఫీసులో వార్తలు, ఎలిమెంటరీ స్కూల్‌లో పగిలిన గచ్చు-వాలిన గోడ, కరణంగారి చావిడి అందులో పిల్లలు ఆడే పులి-మేక, అష్టాచెమ్మా, కార్తీకమాసంలో కోతికొమ్మచ్చి, అట్లతద్దికి తోటలో ఉయ్యాల, అవధానుల చెరువులో చేపల వేట, కామయ్య గారి బుట్టలు అల్లే అంగడి, పట్నాల సుబ్బయ్యశెట్టి వంద ఏళ్ల ఖద్దరు కొట్టు, వేదాంతంవారి మూడోతరం ఆయుర్వేదం దుకాణం, ఏటిలో బుడ్డోళ్ల గుడల్లేని ఈత, శనివారం రామాలయంలో హరికథ, సాయంత్రం రాంబాబు పంతులుగారి ఇంట్లో ఎం ఎస్ రామారావుగారి హనుమాన్ చాలీసా, ఘంటసాల మాస్టారి సుప్రభాతం, గౌరీశంకర్ సినిమాహాల్‌లో నేలటికెట్టు, అయ్యంగారి హోటల్‌లో సాంబార్ ఇడ్లీ, బడి దగ్గర పుల్ల ఐస్, కరీంభాయ్ రంగూన్ బొమ్మలపెట్టి, మా నాన్న తొక్కిన సైకిల్, నేను చదివిన చందమామ కథల పుస్తకం, గాంధీపార్క్ దగ్గర పాతతరం స్నాక్స్ బండిలో కారాలు, రంగుసోడా... ఇలా రాసుకుంటూపోతే చాలా వున్నాయండి. కానీ రాబోయే రెండేళ్లకి ఇవి చాలు... ఇంతలోనే మరో ఆలోచన! ఇన్ని మంచి విషయాలు చూసాక మా పిల్లలు ప్రపంచమంతా ఇలాగే చాలా మంచిగా వుంటుంది అనుకుంటారేమో!! అందుకని వాటితో పాటుగా జీవితానికి మరోవైపు ఎప్పుడూ వుండే కొన్ని నిజాల్ని కూడా ఆ లిస్టులో పెట్టా....

జనస్రవంతిలోకి వచ్చిన పాత naxalite నడుపుతున్న అనాధశరణాలయం, వూరి పంచాయతి ఎన్నికల రాజకీయ గొడవల్లో రెండుకాళ్ళూ పోయిన సూరిగాడిని, బాగా తాగి హఠాత్తుగా చచ్చిన మా రైతు రాజారావుగాడి పెళ్ళాం, పిల్లల పేదరికాన్ని, కళ్ళులేని మా చుట్టం కొడుకు పవన్‌గాడి పగటి అంధకారాన్ని, వ్యాపారంలో మొత్తం ఆస్తులన్నీ పోయి బర్మా క్యాంపులో బతుకుతున్న మా చిన్ననాటి ధనవంతుల్లో ఒకరిని, గ్రానైటు క్వారీలో రోజువారీ కూలి పనికివెళ్తున్న చిన్న పిల్లల్ని, తెల్లవారి 4 గంటలికే లేచి పక్కూరు హైస్కూల్‌కి వెళ్తున్న మన దేశ భవిష్యత్తుని... చివరగా 70 ఏళ్ళు దాటినా కూడు పెట్టే దిక్కులేక, ఊరబెట్టిన ఉసిరికాయలు బడికాడ అమ్మే అవ్వని... చూపించాలి. అబ్బ! ఇక చాలు నిజాల్ని ఇంకా చూపిస్తే మా కేశవ్‌లా ఉద్యమం అంటూ అన్నల్లో కలిసిపోతారో లేక enlightenment కోసం హిమాలయాలకి పోతారో అని భయమేస్తుంది.

జీవితంలో ఇవన్నీ నాకు చాలా నేర్పించాయి అన్నది స్వానుభవం. అవి నేర్పిన పాఠాలు నాకు university లో కూడా చెప్పలేదు. I wish my efforts will yield and my kids will learn from it. మీరు కూడా ఆలోచించండి... నిజమే, సాంబమూర్తి ఎమోషనల్ లిస్టులో లాజిక్ వుంది అనిపిస్తే... ప్లాన్ చెయ్యండి... నిజమైన ప్రపంచానికి చాలా దగ్గరగా వుండే మన ఊరిని చూపించండి ... జీవితానికి సరిపడా నేర్చుకోమనండి.

– సాంబమూర్తి
HR

# Book review

## The Greatest salesman in the world

"What you are today is not important... for in this runaway bestseller you will learn how to change your life by applying the secrets you are about to discover in the ancient scrolls" Says the Author Mr Og Mandino.

I might well term this book as one of the more valuable discoveries in my life. The book - actually a booklet of just about 123 pages, is not about great philosophy or Gyan - it is all about action points that make for successful living.

The book is essentially centered around a camelboy called Hafid, who goes on to amass huge wealth and fame, basis his application in life of 10 principles from age old scrolls.

As the author says - "The only difference between those who failed and those who succeeded lies in the difference of their habits" and that it is only possible to substitute a bad habit with a good one. The author then proceeds to elaborate on the various habits to be cultivated in the different scrolls. Very much common sense, but what we generally lose sight of in the course of our busy lives. Various ideas explored as below.

- Scroll I - The Power of Good Habits
- Scroll II - Greet Each Day With Love In Your Heart
- Scroll III - Persist Until You Succeed
- Scroll IV - You Are Natures Greatest Miracle
- Scroll V - Live Each Day as if it Were Your Last
- Scroll VI - Master Your Emotions
- Scroll VII - The Power of Laughter
- Scroll VIII - Multiply Your Value Every Day
- Scroll IX - All is Worthless Without Action
- Scroll X - Pray to God for Guidance




The way the scrolls are prescribed for consumption is the Key - one should read each scroll for a month.. Thrice a day - the morning after one wakes, before the mid day meal and before going to sleep - aloud ! and in such way, are the principles imprinted into the subconscious - charting the future behaviours of the individual in a positive manner.

Very Inspiring, POWERFUL and Strong LIFE - CHANGING words, if one chooses to read the 10 scrolls as instructed ! Wishing you good reading and a great life!

Sample Extract:

"I was not delivered unto this world in defeat, nor does failure course in my veins. I am not a sheep waiting to be prodded by my shepherd. I am a lion and I refuse to talk, to walk, to sleep with the sheep. I will hear not those who weep and complain, for their disease is contagious. Let them join the sheep. The slaughterhouse of failure is not my destiny.

I will persist until I succeed."

Contributed by:
- Praveen
Analysis & Research

# గురుపాదాల విలువ



భారతదేశం నుంచి అమెరికాకి వచ్చిన ఓ స్వామీజీకి ఓ నది ఒడ్డున గల ఆశ్రమానికి హిందూమతంపై ఆసక్తి ఉన్న ఓ అమెరికన్ వెళ్లి వాళ్ల లైబ్రరీ నుంచి హిందూమతం గురించిన ఎన్నో పుస్తకాలు తీసుకెళ్లి చదివాడు.

ఆ పుస్తకాలు తిరిగి ఇచ్చేశాక స్వామీజీతో చెప్పాడు.
"హిందూమతంలో నాకంతా నచ్చింది. ఒకటి తప్ప"
"ఏమిటిది అందులో నీకేం లోపం కనబడింది?" అడిగారాయన.

"పాద నమస్కారాలు. శిష్యులు గురువుగారి పాదాలనాశ్రయించడం. పాదాలు శరీరంలో అధమస్థానంలో ఉంటాయి. మనం బాత్‌రూమ్‌లోకి వెళ్లినప్పుడు తప్పనిసరిగా పాదాలు కడుగుతాం. శరీరంలో బురద, మురికి, మట్టి లాంటివి అధికంగా ఉంటేది పాదాలకే. అలాంటి పాదాలకి ఓ పవిత్ర స్థానం ఇవ్వడం నాకు నచ్చలేదు. గురువు శరీరంలోని ఏదో ఒక అవయవం మీద గౌరవాన్ని ప్రదర్శించాలనుకున్నపుడు అది ఉన్నత స్థాయిలో శిరస్సు పట్ల ప్రదర్శిస్తే బావుండేదనిపిస్తోంది. గురువు కాలి బొటనవేళ్ల నించి గంగా యమునలు ప్రవహిస్తుంటాయని, ఆ నీటిని శిష్యుడు తల మీద చల్లుకుంటే పవిత్రమౌతాడని చదివాను. కానీ అదంతా ఊహతో కూడిన కల్పన తప్ప అందులో నిజం ఎక్కడుంది?'
అడిగాడా అమెరికన్ సీరియస్‌గా.
స్వామీజీ చిన్నగా నవ్వి, లేచి చెప్పాడా అమెరికన్‌తో.
"అలా నది వద్దకు వెళ్లి మాట్లాడుకుందాం. పద"
ఇద్దరూ నది ఒడ్డుకి వెళ్లారు. అక్కడ కొందరు జాలర్లు నదిలో చేపలు పడుతున్నారు. నీళ్లలో నిలబడి వలని దూరంగా విసురుతున్నారు. వలలో చేపలు పడ్డాక, వాటిని పట్టుకొని బుట్టలో వేసుకొని మళ్లీ వలని దూరంగా విసురుతున్నారు.
"జాలర్ల వలలో ఏ చేపలు పడుతున్నాయి? వారి పాదాల వద్ద ఉన్నవా? లేక దూరంగా ఉన్న చేపలా?" ప్రశ్నించారు స్వామీజీ.
"దూరంగా ఉన్నవే" చెప్పాడు అమెరికన్ వినమ్రంగా.
"భగవంతుడు ఆ జాలరి వంటివాడు. అతని చేతిలోని వల మాయ. దేవుడు విసిరే వలలో గురుపాదాలను ఆశ్రయించిన చేపలు అనే శిష్యులైన భక్తులు మాయకి చిక్కరు. దాంతో మోక్షాన్ని పొందుతారు. గురుపాదాలను ఆశ్రయించకుండా, వాటికి దూరంగా ఉండే జీవులు మాయలో చిక్కుకుని జననమరణ చక్రంలో పడి కొట్టుకుంటూంటారు" స్వామీజీ చెప్పారు.
గురువు పాదాలను శిష్యులు ఆశ్రయించడంలోని మర్మం ఆ అమెరికన్‌కి అప్పుడు చక్కగా అర్థమైంది.

మల్లాది వెంకటకృష్ణమూర్తి
'ఆధ్యాత్మిక చిన్న కథలు' పుస్తకం నుంచి

# తెలుసుకుందాం ....

## ఓ తమాషా లెక్క



శ్రీరామ రామ రామేతి
రమే రామే మనోరమే
సహస్ర నామ తత్తుల్యం
రామ నామ వరాననే

ఇది విష్ణు సహస్ర నామం గురించి ఈశ్వరుడు పార్వతీ దేవికి చెప్పిన శ్లోకం.
రమే రామే మనోరమే అన్నవి ఈశ్వరుడు పార్వతీదేవిని ఉద్దేశించి పలికినవి .
శ్రీరామ రామ రామేతి, సహస్ర నామ తత్తుల్యం అంటే – విష్ణువుకు సంబంధించిన నామాలైన ఈ వెయ్యింటినీ జపిస్తే ఎంత పుణ్యం వస్తుందో – రామ రామ రామ అని అంటే అంత పుణ్యం వస్తుందని అర్థం. ఇది ఈశ్వరుడు చెప్పినట్టుగా విష్ణు సహస్ర నామం ఉత్తర పీఠికలో వుంటుంది.

దీనికి సంబంధించి మరో తమాషా లెక్క వుంది. 'రామ' లోని 'రా' అష్టాక్షరీ మంత్రమైన 'ఓం నమో నారాయణాయ'లోని 5వ అక్షరం. 'మ' అనేది 'నమశ్శివాయ' అనే పంచాక్షరి లోని 2వ అక్షరం. అలా 'రామ' అంటే 5 x 2 అనుకుంటే 'శ్రీరామ రామ రామేతి' లోని మూడుసార్లు వచ్చే 'రామ' శబ్దాన్ని '5 x 2' గా అనుకుని దాన్ని మూడు సార్లు హెచ్చవేసినట్టు '10 x 10 x 10'గా మార్చుకుని చూస్తే ఆ విలువ 1000 కదా !? ఏవంటారు ?

## ఊరక రారు మహాత్ములు

ఎవరైనా అనుకోకుండా వచ్చినప్పుడు తెలుగు వారిళ్ళలో తరచుగా వాడే మాట... 'ఊరక రారు మహాత్ములు'.

భాగవతంలో కంసుడి మరణం తర్వాత వసుదేవుడు తన పురోహితుడైన గర్గుణ్ణి వ్రేపల్లెకు పంపిస్తాడు – (కృష్ణుణ్ణి పెంచిన) నందుడి యోగక్షేమాలు తెలుసుకుని రమ్మని. అప్పుడు ఆ పురోహితునికి సముచిత సత్కారాలు చేసి నందుడన్న మాటలివి...

ఊరక రారు మహాత్ములు
వార ధముల యిండ్లకడకు వచ్చుట లెల్లం
గారణము మంగళములకు
నీ రాక శుభంబు మాకు, నిజము మహాత్మా !

(పెద్దలు ఊరకనే రారు. వారు సామాన్యుల ఇండ్లకు రావడం సర్వ శుభాలకు కారణం)
విశేషం ఏమిటంటే ఈ పద్యాన్ని పోతన రాశాడనీ, ఇది భాగవతంలో ఉందనీ చాలా మంది తెలుగు వారికి తెలియనే తెలియదు. అయినా ఒక లోకోక్తిగా మిగిలిపోయింది. కాకపోతే నందుడి ద్వారా పోతన ఎంతో భక్తితో పలికించిన ఈ పద్యపాదాన్ని వెటకారార్థంలో కూడా మనం ప్రయోగిస్తూ వుంటాం.

## అపర్ణ

పార్వతీదేవికి గల పేర్లలో ఇదొకటి. పూర్వం తపస్సు చేయడానికి అడవికి వెళ్ళిన ఋషులు ఆకులు, అలములు తిని బ్రతికేవారు. శివుని కోసం పార్వతీదేవి కనీసం ఆకులైనా ముట్టకుండా కొన్ని వేల సంవత్సరాలు తపస్సు చేసింది కనుక ఆమెకు 'అపర్ణ ' అనే పేరు వచ్చిందని పురాణ కథనం.
(పర్ణము అంటే ఆకు)

– రాజా
ప్రోగ్రామింగ్

## Training & Development



One day training session on soft skills at Panjagutta Office

## Maa Toon



# Marketing Ideation

## Soon, brands to shift to the other side of the dot on the Web

Indian companies consider applying to ICANN as it invites applications for new domain names.

You may soon see domain names ending with .tata, .reliance, .bharti,. SBI or even .mahindra.

With the 'Internet Corporation for Assigned Names and Numbers' (ICANN), regulator of domain names, inviting applications for new generic top-level domain names (gTLDs), corporate India is going to carve its own identity on the world wide web.

India's largest conglomerate, Tata Group, confirmed with Business Standard it is considering registering Tata as a domain name.




This means any public or private organisation in the world can give application to create and operate a new domain registry. If Tata gets ICANN's approval, all Tata Group companies can use it in their web address. The Tata Steel web address might read: Http://steel.tata and so on.

CATEGORIES OF DOMAIN NAMES

* Generic names like .shop, .lipstick, .music or .food: This will see the highest competition with bidding in the range of $10-20 million

* Brands and corporates: Since they are governed by intellectual property, brands will be given the first option

* Geo specific domains: .Mumbai, .Delhi, .Paris Will need approval from local government bodies/state government.

* Communities: .PETA, .IIT, .IIM

Domain names are divided in two segments: generic top-level domains (gTLDs) and country code top-level domains. The former accounts for domain names like .com, .net, .org, and .info, while the latter is country specific like .in (India), .de (Germany) and .uk (UK).

It is after a decade that ICANN has started accepting new domain names, even amid criticism and concern from several commissions across the globe. While this will increase the number of web addresses by allowing domain names such as .Mumbai, .Delhi, .Coke or even .anything, it has raised concerns over cybersquatting.

Indian corporate houses and domain registrars like Net4 and Directi are also preparing to apply for domain names.

For the ease of Indian corporates and brands, Net4 has put in place a turnkey service that will provide them with the know-how of the process. Net4 is also applying from a single generic gTLD. "We will make an application for a single generic gTLD and are looking to apply somewhere in February-March," he added.

Directi, another major registrar of domain names in India, is also in the midst of applying for several strings of gTLDs. "The geo-based gTLDs need to be worked out with the local and central government bodies, so we will not be looking into this segment as of now. But, we plan to apply for certain strings in the gTLD segment. We will not apply for any string that has an IP attached to it," said Anirudh Kumar, senior manager, strategy, Directi.

With India's internet users touching the 100 million mark in 2011, players like Directi believe there is commercial potential in having generic gTLDs. "We do see a fair amount of interest in India. When .Org and .Com were launched, India's internet growth was low, so many have missed the opportunity to have interesting domain names.

- Aditya
Ad-Sales

*************************************************************************************************************************

# To All Those Softees

There was a good old barber. One day a florist goes to him for a haircut. After the cut, he goes to pay the barber and the barber replies: I am sorry, I cannot accept money from you, I am doing a Community Service. Florist is happy and leaves the shop. The next morning when the Barber goes to open his shop, there is a "Thank You" Card and a dozen roses waiting at his door. A Confectioner goes for a haircut and he also goes to pay the barber he again refuses to take the money. The Confectioner is happy and leaves the shop. The next morning when the Barber goes to open his shop, there is another "Thank you" Card and a dozen Cakes waiting at his door. A Software Engineer goes for a haircut and he also goes to pay the barber again refuses the money saying that it was a community service. The next morning when the Barber goes to open his shop, guess what he finds there

A Dozen Software engineers waiting for a free haircut... With Printouts of the Forwarded mail mentioning about free haircut!

-Sirisha
Scheduling

# వయసే అందాల బృందావనం

మన జీవిత బృందావనంలో వచ్చే నాలుగు దశలు బాల్యం, యవ్వనం, కౌమారం, వార్ధక్యం. ప్రతీ దశలో ఒక అందం దాగి ఉంటుంది. మన జీవనప్రయాణంలో ఎన్నో జీవిత సత్యాలు పాలల్లో నీళ్లలా కలసి ఉంటాయి. కొంత వయసు వచ్చాక కానీ వాటిల్లోని లోతుపాతులు మనకు సరిగ్గా అర్థంకావు.

మన జీవితం అలా రైలు బండిలా సాగిపోతుంది. ఆ ప్రయాణంలో ఎన్నో స్టేషన్స్ వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. అలానే బతుకు రైలు బండి గమ్యం వైపు సాగుతూనే ఉంటుంది. లైఫ్‌లో అందరికీ చాలా నచ్చేది, చాలా సంతోషంగా ఉండే దశ 'బాల్యం'. బాల్యంలో ఇంట్లో మనదేపై చేయి. అప్పుడు మనం ఏం చేసినా, చేయకపోయినా, నవ్వినా, ఏడ్చినా మన చుట్టూ ఉండేవారు మనల్ని చూసి చాలా సంతోషిస్తారు. మనం చేసే చిలిపి పనులు చూసి మురిసిపోతారు. మనకు మాత్రం ఏం తెలియదు మనకు నచ్చింది, కంటికి ఇంపుగా కనిపించినది పట్టుకుని ఆడుకోవడమే. ఇంట్లో ఏ వస్తువు కంటికి కనిపించినా దాని కేరాఫ్ అడ్రస్ మన నోరే. అమ్మ చందమామని చూపిస్తూ తినిపించే గోరు ముద్దలు, ఇంట్లో వాళ్ళ ముద్దులు... వీటితోనే కడుపు నిండి పోతుంది. ఇంకొంచెం ఊహ వస్తే ఎంచక్కగా స్నేహితులతో ఆటలు, పాటలు... ఇదే మన లోకం.



ఇంట్లో ఉన్న బెల్లం ముక్క అయినా, కొండమీద కోతి అయినా మనం కోరితే దిగి రావాల్సిందే. లేకపోతే ఏడ్చి గగ్గోలు పెట్టి నానా రభసా చేస్తాం. స్కూలు వెళ్ళడం మొదలు పెట్టిన తర్వాత స్నేహితులతో ఆటలు, చదువు వీటితో టైమే తెలియదు. ఇంటికి వచ్చింతర్వాత స్కూల్లో విషయాలు అమ్మకి కథలుగా చెప్పడం బాగుంటుంది. పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుంటే ఇంకేముంది! అందరి ముందూ ఫోజులు కొట్టడం, గిఫ్ట్ తెప్పించుకోవడం, అప్పటికి అదే చాలా గ్రేట్‌గా అనిపిస్తుంది. ఎంత పెద్దవారైనా వారి బాల్యం గురించి మాట్లాడితే మాత్రం మళ్ళీ చిన్న పిల్లలవుతారు. ఇలా ఆడుతూ పాడుతూ మనకు తెలియకుండానే యవ్వన దశలోకి అడుగుపెడతాం.

బాల్యంలో మనం మన చుట్టూ ఉన్న వారిని రంజింప చేస్తాం. కానీ యవ్వనంలో మన చుట్టూ ఉన్న ప్రపంచం మనల్ని బాగా ప్రభావితం చేస్తుంది. మనకు చక్కగా అన్నీ అర్థం అవడం మొదలవుతుంది. చిన్నప్పుడు ఏడ్చి సాధించుకున్నట్లు కాకుండా సాధ్యాసాధ్యాలు కొంచెం ఆలోచించడం మొదలవుతుంది. అమ్మానాన్న, తోబుట్టువులతో ఎంత సరదాగా ఉన్నా, అవసరాల్లో పెద్దరికానికి తలవంచాలి. యవ్వనం మన జీవితంలో ఎంతో ముఖ్యమైనది. మంచీ, చెడు ఏదీ సరిగ్గా జడ్జ్ చేయలేక పోతాం. ఎందుకంటే చుట్టూ ఉండే ప్రపంచంలో ప్రతీదీ మనకు నచ్చేస్తుంది. కానీ వాటిల్లో సరిగ్గా మంచివి మన వాళ్ళ సాయంతో సెలెక్ట్ చేసుకుంటే జీవితం కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ఇప్పుడే జీవితంలో ఒక మంచి దిశ నిర్దేశించుకుని, దాని కోసం కష్టపడటం మొదలుపెడితే ముందు జీవితం చాలా సంతోషంగా గడుస్తుంది.

ఇప్పుడే ఎదుటి వారితో ఎలా ఉండాలి, మన వాళ్ళని ఎలా చూసుకోవాలి ఇవ్వన్నీ తెలుసుకునే సమయం. ఈ టైంలో ఎవ్వరన్నా మనం అనుకున్నది తప్పు అనగానే మనకు కోపం వచ్చేస్తుంది. కానీ ఆ చెప్పేది మనకు కావలసిన మన వాళ్ళు అయినపుడు ఆలోచించాలి. దాని వల్ల మనకు మంచే జరుగుతుంది. 'పెద్దల మాట చద్దన్నం మూట' అన్నారు కదా! దానిని కరెక్ట్‌గా ఆచరిస్తే అది అమృతపు ఊట అవుతుంది. వాళ్ళు నడిచి వచ్చేసిన దారిలో మనం ఇప్పుడు నడుస్తున్నాం. అది తెలుసుకుని వాళ్ళ అడుగుజాడల్లో నడుస్తూ మనం లైఫ్‌ను స్టార్ట్ చేయాలి. ఈ వయసులో చాలా మంది స్నేహితులు, వాళ్ళందరితో చిన్న చిన్న సరదాలు అన్నీ కలిస్తేనే యవ్వనం అందంగా ఉంటుంది. ఈ యవ్వనం చివరి దశలోనే చాలా మంది జీవితంలో పెళ్లి అనే ఘట్టం కూడా చోటు చేసుకుంటుంది. పెళ్ళితో జీవితంలో కొత్త బంధాలు, బంధుత్వాలు చాలా వచ్చేస్తాయి. పెళ్ళి అయిన కొత్తలో కొత్త వధూవరులు వాళ్ళ లైఫ్‌లో కొత్త కోణాన్ని ఆవిష్కరించుకుని, ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ఉండే సరికి కౌమార దశకి చేరుకుంటారు.

కౌమార దశలో పెళ్ళితో వచ్చిన బంధాలకు పిల్లలు అనే బంధం కూడా తోడవుతుంది. ఈ దశలోనే వాళ్ళ పిల్లల్ని మంచిగా ఎలా పెంచుకోవాలో ప్లాన్ చేసుకుంటూ, వాళ్ళ తల్లిదండ్రుల్ని ఎంతలా చూసుకోవాలో ఆలోచిస్తూ, వాళ్ళ జీవితాల్ని ఎలా సాగించాలో ఇలా ఇన్నింటిని అష్టావధానం, శతావధానంలా సంసార సాగర మధనం స్టార్ట్ చేస్తారు. కానీ ఈ దశలోనే వీళ్ళు తల్లిదండ్రులకు, వాళ్ళ పిల్లలకు వారధిలా ఉండాలి.

తల్లిదండ్రుల అనుభవాల నుండి తెలుసుకుని, పిల్లల్ని మంచిగా వృద్ధిలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలి. కుటుంబ బంధుత్వాలు, వాటిల్లోని ఆనందాలు ఇవే మన భారతీయ కుటుంబ వ్యవస్థను ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధం చేశాయి. అమ్మా, నాన్న, అక్కాచెల్లెళ్ళు, అన్నదమ్ములు, బాబాయి-పిన్నీ, అత్త - మామ... ఇలా ఎంతమంది అయినా ఇమిడిపోయేదే మన భారతీయ కుటుంబ వ్యవస్థ. కౌమార దశలో ఇలాంటి కుటుంబాన్ని బాధ్యతగా చూసుకునే వాళ్ళ ప్రతీ పనిలో అందం, హుందాతనం కనిపిస్తాయి. ఈ దశలోనే జీవితంలోకి చాలా మంచిమంచి అనుభవాలు చేరతాయి. జీవితంలో అన్నీ సర్దుకుంటూ, పిల్లల్ని, వారి పెళ్ళిళ్ళను చూస్తూనే వృద్ధాప్యంలోకి అడుగుపెడతారు.

వృద్ధాప్యంలో వీరికి మనుమళ్ళు, మనుమరాళ్ళతో మంచి కాలక్షేపం. వారి అనుభవాలను వీళ్ళకు నేర్పుతూ కాలాన్ని గడుపుతారు. కానీ ఈ వయసులోనే వీరు మామూలుగా చేతికర్ర వాడుతూ ఉంటారు. కానీ వీళ్ళ అనుభవాల్ని వాళ్ళ పిల్లలకు, వాళ్ళ వాళ్ళ పిల్లలకు ఊతంగా, చేతికర్రలా మార్చి జీవితాన్ని నడిపిస్తారు.

బాల్యం నుంచి వృద్ధాప్యం వరకూ అన్నీ దశల్ని పరిపూర్ణంగా, పూర్ణకుంభంలా, పవిత్రంగా ఉంచుకుని తరించడం వయసిచ్చిన వరం.

ఈ నాలుగు దశల సంసార సముద్రాన్ని ముచ్చటగా మూడుసార్లు ఆ భగవంతుడి తీర్థంలా చక్కగా మనసులోకి తీసుకుని నెత్తి మీద పెట్టుకుంటే అనిపించదూ **"వయసే అందాల బృందావనం"** అనీ!!

– వి. మాధురి

ప్రోగ్రామింగ్

# జిల్ జిల్ పజిల్ - 9

**(పజిల్‌ని జిరాక్స్ తీసి నింపి వెనుక వైపు మీ వివరాలురాసి పంపండి. బహుమతి రూ.500/- చొప్పున ఇద్దరు విజేతలకు)**

అడ్డం :

1. ఉత్తమ నటుడిగా మహేశ్ బాబుకి నందీ అవార్డునిప్పించిన దర్శకుడు (2)
3. బ్రహ్మానందం మనసు పడ్డ ఎన్టీయార్ హీరోయిన్ (5)
6. రామానాయుడి సినిమాలో నటించిన చార్మీ పాత్ర పేరులోని చివరి రెండక్షరాలు (2)
9. ఉత్తమ కుటుంబ కథాచిత్రంగా నందీ అవార్డుని గెలుచుకున్న శర్వానంద్ చిత్రం (7)
11. విక్రమ్ , ఆసిన్ నటించిన డబ్బింగ్ సినిమా (2)
12. - - రేయి ఏ ఝాములో (2)
13. పది నిలువు సినిమాలోని హీరో (2)
14. వాలుజడ-తోలుబెల్టు హీరోయిన్‌ను కన్నతల్లి... ఒకప్పటి ఎన్టీయార్ హీరోయిన్ (3)
16. అంధురాలిగా నటించి నందీ అవార్డు అందుకున్న నటి (2)
18. 'నానీ' లో మహేశ్‌బాబుని తన బ్యాచ్‌తో చితక్కొట్టేసిన నటిని కన్నతల్లి (2)

నిలువు :

2. చిరంజీవి విలన్‌గా నటించిన బాలచందర్ కలర్ చిత్రంలోని హీరోయిన్ (4)
3. ఏడుకొండలవాడిపై ఘంటసాల ప్రైవేట్ సాంగ్ పల్లవితో వచ్చిన సినిమా మొదటి రెండక్షరాలు (2)
4. సూర్య వదిన గారు (2)
5. ఓ సినిమాలో చిరంజీవిని చాలెంజ్ చేసిన ప్రకాశ్‌రాజ్ కూతురు (3)
7. 'భలే మంచిరోజు' అనే పాట గల సినిమా (6)
8. ఈ ఆడియో కంపెనీ ఓనర్ దర్శకుడయ్యాడు (3)
9. అక్కినేనితో హిందీలో నటింపచేసిన అలనాటి హీరోయిన్ (5)
10. వెంకటేశ్ హిందీలో మరోసారి నటించడానికి కారణమైన తెలుగు సినిమా (4)
15. - - వరమాయె మదిలో (2)
17. టి. కృష్ణగారబ్బాయి హీరోగా సెటిలయింది ఈ సినిమాతోనే (2)




(సమాధానాలు వచ్చే సంచికలో...)

కూర్పు: రాజా



## జిల్ జిల్ పజిల్ - 8

WINNER

1. B. Bhanu
   Dept: Programming

## మంచి రచన

గత సంచికలో ప్రచురితమైన వ్యాసాలలో రూ. 500 బహుమతికి అర్హమైనదిగా సంపాదక మండలి ఎంపిక చేసిన వ్యాసం...

### మా ఊరు ఉండవల్లి

రచయిత – ప్రసాదం రఘు (ప్రోగ్రామింగ్)

విజేతకు 'ఇమాజిన్' అభినందనలు!



## జవాబులు

- దాని పేరే "ఉందానగర్."
- ప్రేమ్ నగర్.
- రోల్ అంటే రోళ్ళు. రాయ్స్ అంటే రాళ్ళు. ఆ కారు కూడా రాళ్ళ నించీ రోళ్ళు తయారుచేసేంత సహజంగా తయారైందని చెప్పడం కోసం దానికి రోళ్ళూ రాళ్ళూ అని పేరు పెట్టారు. అదే ఇంగ్లీషులో రోళ్సూ రాయ్సూ అయింది. చివరికి, రోల్స్ రాయ్స్‌గా స్థిరపడింది. (రోల్స్ రాయ్స్ కారుని మనం ఆర్డర్ చేసిన తరువాత మనం కోరిన విధంగా తయారుచేసి ఇస్తారు.)
- నాగోల్‌లో వుంది
- లకడీకాపూల్‌లో విరుస్తాయి. ( లకడీ=కర్ర, పూల్=పూలు.)

## Just Married



Bharadwaj with Rishitha
(D/o K R N Tagore - Department : Programming)
Marriage Date : 18th December 2011

## Just Married



Srinidhi with Deepthi
(D/o Satya - Department : Fiction)
Marriage Date : 18th December 2011

## Just Married



Samanth Kumar with Padma Priya
Department : AD-Sales
Marriage Date : 5th December 2011

## 1st Birthday



B. Jaswanth Rish
S/0 B.Raju - Department : Security
5th January



Goparaju Sri Vamsy (8th)
(S/o G. Radha Krishna-Prog.)
got 87% in 1st grade piano
examination conducted by
Trinity College,
London



Trinity College London

Goparaju Sri Vamsy

TRINITY GUILDHALL
Level 1 Award in
Graded Examination in Music Performance

Grade 1
Piano

with Distinction

## PAINTING



బి. హరీష్
S/o శ్రీనివాస్ (లైట్‌మెన్)

## 'మా టాలెంట్'

'ఇమాజిన్' కేవలం మాటివి సభ్యులకే కాదు.. వారి కుటుంబ సభ్యులకు కూడా! వారి సృజనాత్మకతను కూడా ప్రోత్సహిస్తుందని చెప్పడానికి ఇమాజిన్ సంతోషిస్తోంది. మీ పిల్లలు రాసే చిన్న చిన్న కథలు, వాళ్ల వేసే బొమ్మలు 'ఇమాజిన్' ప్రచురిస్తుంది.మీ పిల్లలు పొందిన అవార్డులు, మెడల్స్ గురించి కూడా రాయండి. మా కుటుంబం అంతా మీ పిల్లల టాలెంట్ చూసి, అభినందిస్తుంది అది మీకు గర్వకారణం.

imaagine@maatv.com



* The magazine is meant for In-house circulation only